THE ANDHRA PATRIKA . MADRAS

4 పేజీలు వెల 1 అణా.

ఆసియాకు కావల్సింది బుల్డోజర్లుగాని టాంకులుగాదు:అమెరికావిధానంపైబౌల్స్‌మిమర్శ
—8 వ పేజీ

ఆంధ్రపత్రిక

పంచవర్షప్రణాళిక మొదటిమూడేండ్లలో సాధించిన విశేషాలు: ప్లానింగు కమిషన్ సమీక్ష
—2 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 288 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO బుధవారము 20-1-1954

బందరు రేవు అభివృద్ధిపట్ల ఆంధ్రప్రభుత్వశ్రద్ధ

పౌరసన్మానసభలో గవర్నర్ చందులాల్ త్రివేది వివరణ

కాలువపూడికతీసేందుకు డ్రెడ్జర్ ఏర్పాటుకు ఆలోచన

బందరు, జనవరి 18. "మీ రేవుకు చాలా అసౌకర్యాలు వున్నాయి. పరుకులు ఎక్కించడం దింపడం, మొదలైన పనులు చేయడానికి నిర్మించిన ప్రదేశంనుంచి సముద్రంలో కలపే కాలువ తరుచు మేటవేసుకుపోతుంది ప్రతిసారీ యీ మేట తీసివేయడానికి కొంతమొత్తం కేటాయించబడింది ఒక చిన్న డ్రెడ్జరునుకొని యిక్కడ శాశ్వతంగా వుంచే ఆలోచన జరుగుతోంది" అని గవర్నరు శ్రీ త్రివేదీ నేడు పురపాలకసంఘంవారి సన్మానానికి సమాధానంగా అన్నారు.

గవర్నరు శ్రీ త్రివేదీ విజయవాడనుంచి కారులో యీ పురదయం యిటకువచ్చారు. వారివెంట అంగరక్షకులు కెప్టెన్ భగవాన్‌దాసు, కలెక్టరు పి వైద్యనాథన్, డి. యస్. పి. శ్రీ యస్ రామయ్యపిళ్లైగార్లువున్నారు.

పురమందిరంవద్ద మున్సిపల్ ఛైర్మన్ శ్రీ కె. వరసింహారావుగారు గవర్నరుగారికి స్వాగతమిచ్చి కనకవర్షం ఖరీదు అవుతుందు, కాబ్బిలర్లు మరి పరిచయం చేశారు. జిల్లాజడ్జి శ్రీ త్రివేదీ బాపారావుగారు పరిచయం చేయబడినారు. పాయుధ రిజర్వుదళాలు విన్యాసం జరిపారు. సివిల ఛైయిర్మన్ గారు స్వాగతపత్రం సమర్పించారు

పురపాలకసంఘం విజ్ఞాపన

ప్రభుత్వంచే నియమింపబడిన కోకల్ ఫైనాన్సు విచారణ సంఘం పిఫార్సులను, రత్నసభాపతి మొదలియారు కమిటీ పిఫార్సులను అమలులో పెట్టే స్థానిక సంస్థలను రాష్ట్రంలో నిజమైన అంతర్భాగాలుగా చెయ్యాలని కోరుతూ గవర్నరు శ్రీ త్రివేదికి పట్టణ పురపాలకసంఘంవారు నేడు ఒక సమ్మానపత్రం సమర్పించారు. అందులో యింకా యిలా పేర్కొన్నారు.

"రాష్ట్రావతరణంతో రాజధాని సమస్యతీవ్రతరమైనది. అది ఎంతత్వరగా పరిష్కారమైతే ప్రజలకు అంతమంచిది. మచిలీపట్నంరేవు పూర్వం నుంచీ వ్యాపారానికి ప్రసిద్ధిచెందిందికనుక యీ రేవును అభివృద్ధిచేసి మాతృప్రదేశరేవుగా పునర్నిర్మించాలి. చేతి మున్నగుకుటీర పరిశ్రమలు యీ ప్రాంతంలో పునరుద్ధరించాలి.

"మచిలీపట్నం ప్రస్తుతం సుమారు 80 వేల జనాభా కలిగివున్నది. ఆస్తిపన్ను 100 కి 28 వంతులైనా పురపాలక సంఘంవారు ఆర్థికంగా యిబ్బందుల పెడుతూన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవలంబించే ఋణములు, శాతపుగాంట్లు విధానం బదులు శాస్త్రీయపద్ధతిపై గ్రాంటులు యివ్వాలి దానికిముందు ప్రతిమున్సిపాలిటీ అవసరాలు తెలుసుకోవాలి జనాభా నిరుద్యోగుల సంఖ్యా వివరాలు వైశాల్యం దృష్టిలో ఉంచుకోవాలి.

"స్థానిక పరిపాలన తగిన ఆర్థిక పోషణు లేక కుంటుపడుతుండిన మున్నలవిధానంలో గమనించవలసింది పనులు చేయడానికి గల శక్తి గురించే కాదు, చెల్లించే శక్తి కూడ చూడాలి. లేకపోతే రాబడి ఆధారాలే దెబ్బతిన గలవు. కనుక ఆదరణలో స్థానిక పరిపాలన కూడ, కార్యాలయం నిర్వహించినట్లు ప్రభుత్వంలో అంతర్భాగం కావాలి

పట్టణానికి నీటి సరఫరా, డ్రెయినేజి స్కీముల గురించి రాష్ట్ర ప్రభుత్వంవారు పాలనాంగ కమిటీలను, కేంద్ర ప్రభుత్వాలతో సంప్రదించి పంచవర్ష ప్రణాళికలో చేర్పించాలి. లేకపోతే దేశంలో పట్టణాలలో నివసించే 1/6 వంతు జనాభా మధ్యతరగతి బదలి వేసినట్లు కాగలదు.

"ప్రజారోగ్యం, ప్రసూతి, విద్య, కార్మికులు జాతీయ సమస్యలనీ స్థానిక సమస్యలు కావనీ కేంద్రానికి విన్నవించాలి.

"ప్రభుత్వంచే నియమింపబడిన కోకల్ ఫైనాన్సు విచారణ కమిటీ, పిఫార్సులు, రత్నసభాపతి ముదలియారు కమిటీ పిఫార్సులు అమలు పరచి స్థానిక సంస్థలను రాష్ట్రంలోని నిజమైన అంతర్భాగాలుగా చేయాలి

మచిలీపట్నం చల్లని ప్రదేశం

(3 వ పేజి చూడుడు)

జగ్గయ్యపేటవద్ద టీటానియం గనులు

విజయవాడ, జనవరి 18: ప్రపంచ దేశాలన్నీ కావాలని పరితపించేటట్లు జరుపుతున్న టీటానియం లోహం జగ్గయ్యపేటదగ్గర యినవలోహం కలిసి దొరుకుతున్నదని తెలుస్తున్నది. మామూలుగా ఇతర లోహాలతో కలిసి యినుము లభించుట పాధారణంగా వున్నప్పటికీ, టీటానియంమాత్రం చాల అరుదుగా వుంటుందని, అందులోను ఈ లోహం చెప్పుకోదగినంత కాతము లభించగలదని తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలో కిరోసినుగూడ వున్నట్లు యిటీవల అయిల్పదిన విషయం పాఠకులకు విదితమే

(స్వ. వి.)

సంహళభారతీయుల పౌరస్వత్వంపై ఒడంబడిక

ఢిల్లీలో ప్రధానమంత్రుల సంప్రతింపుల సాఫల్యం

న్యూఢిల్లీ, జనవరి 18. సింహళంలోని భారతీయ సంతతివారి పౌరస్వత్వాల విషయమై భారత సింహళ ప్రధానులు నేడు ఒక ఒడంబడికకు వచ్చారు

మూడు రోజుల సంప్రతింపుల ఫలితంగా కుదిరిన ఈ ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలూ ఆమోదింపవలసివుంది.

ఈ ఒడంబడిక వివరించి, సింహళ ప్రభుత్వం భారత పౌరసత్వానికి (పౌరస్వత్వ) చట్టంకింద పౌరులుగా రిజిస్టరు చేయబడటానికి వచ్చిన 8 లక్షల మంది తాలూకు 2,87,000 దరఖాస్తులను 2 ఏండ్లలో పైసలే చేయవలసి వుంటుంది. ఇంతవరకూ 20 వేల మంది మాత్రమే ఈ చట్టంకింద పౌరులుగా రిజిస్టరు చేయబడినారు. ఈ చట్టంకింద రిజిస్టరు అయిన వారిని వదేండ్లపాటు వేరే జాబితాలో వుంచుతారు. అయితే ఇటువంటివారు 250 కి తక్కువగావున్న ప్రాంతాలలో వారి పేర్లను దేశీయ జాబితాలో వేసి వుంచుతారు వేరే జాబితాలో చేర్చబడిన వారికి కూడా ఇతరులతో సమాన హక్కులు వుంటాయి పార్లమెంటులో వీరిప్రతినిధులుఎంతమంది వుండాలో భారత ప్రధానితో సంప్రతించి నిర్ణయిస్తారు.

సింహళ పౌరులుగా రిజిస్టరు చేసుకొని వారు, ఇష్టమైతే భారత పౌరులుగా రిజిస్టరు చేసుకోవచ్చు ఈవిధంగారిజిస్టరు చేసుకోవటానికి సింహళ ప్రభుత్వం ప్రత్యేకార్హణలు కలిగిస్తుంది. దీనివల్ల బలవంతంగా వెనక్కు పంపివేయటం లేకుండా పోతుంది.

రెండుదేశాలమధ్యా అక్రమవలసను నిరోధించేందుకు గట్టి చర్యలు తీసుకొని విషయమైకూడా సమాధానం కుదిరింది.

పర్ జాన్ మంగళవారంనాడు ఢిల్లీ నుంచి బొంబయిమీదుగా కొలంబో బయలుదేరే ముందు ఢిల్లీ విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ ఒడంబడిక భారత సింహళాల సమస్యా పరిష్కారంలో మొదటి మెట్టని అన్నారు. పరిష్కారమే పరికి ఇక ఈ సమస్య అసలే వుండదని ఆశిస్తున్నామని కూడా అన్నారు ఒడంబడిక తమకు తృప్తిగా లేకపోతే దానిపై తాము సంతకంచేసేవారమే కాదంటూ, సింహళంలోని భారతీయ సంతతి ఆదేశపు పౌరులు కాదలుస్తున్నట్లయితే వారికి కూడా ఇది తృప్తికలిగింద గలదన్నారు. ఈ ఒడంబడికలో రెండు దేశాలమధ్యా రాకపోకల పౌరత్వాలు వృద్ధి కాగలవని కూడా అన్నారు.

ఆసియాదేశాల బృందం ఏర్పాటే ప్రపంచ యుద్ధనివారణకు మార్గం

ఆగ్నేయాసియా ప్రధానుల సమావేశం

ఏప్రిల్ 28 మే 7 తేదీల మధ్య జరగగల సూచన

న్యూఢిల్లీ, జనవరి 19: ఆగ్నేయాసియా దేశాల ప్రధాన మంత్రుల సమావేశం ఏప్రిల్ 28 మే 7 తేదీల మధ్య జరగ గలదని సింహళ ప్రధాని పర్ జాన్ కొటేలవల ఇవ్వాళ అన్నారు ఈ సమయం సింహళ భారతి దేశాలకు రెండింటికీ అనుకూలమేనని మిగతా దేశాలు సంగతి తెలియ లేదనీ కూడా ఆయనన్నారు.

ఈ సమావేశంలో పాటు ఈ దేశాల ప్రతినిధుల వారి సమావేశం కూడా ఒకటి జరపాలని వున్నదనీ, ఈ సంగతిని సింహళ ప్రతినిధులకు తెలియచేస్తామనీ అన్నారు.

బర్మా ప్రధాని సమ్మతి

రంగూన్, జనవరి 19: సింహళ ప్రధాని ప్రతిపాదించిన ఆగ్నేయాసియా ప్రధానుల సభలో పాల్గొనేందుకు బర్మా ప్రధాని యూ అంగీకరించినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది. అయితే సభలో ఒక నిర్దిష్ట కార్యక్రమం మంటూ లేకుండా ఏమయినా మేలుగా జరుపుకుని పోవాలని ఆయన సూచించినట్లు కూడా తెలుస్తున్నది.

ఈ సమావేశం ఏప్రిల్, మే నెలల్లో కొలంబోలో జరుగుతుంది.

పాకిస్తానుకు జపాన్ వస్త్రాలు

3 కోట్ల రూపాయల సరుకు సప్లయికి ఒప్పందం

కరాచీ, జనవరి 18: 3 కోట్ల రూపాయల విలువగల జపాన్ వస్త్రాలను తెప్పించుకునేందుకు పాకిస్తాన్ ప్రతినిధులు జపాన్ ప్రతినిధులతో నేడొక సమావేశానికి వచ్చారు ఇంకా దిగుమతి చేసుకునేందుకు సంప్రదింపులు జరుగుతున్నవి.

మలబారు రైతురక్షణ బిల్లు

మద్రాసు, జనవరి 19 మద్రాసు శాసనసభలో నిన్న మధ్యాహ్నం మలబారు రైతురక్షణ బిల్లుకు ఆమోదం తెలిపారు. అధ్యక్షులు సభను నిరవధికంగా వాయిదా వేశారు.

సింహళ ప్రధాని అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 18: మరో ప్రపంచయుద్ధం రాకుండా చేసేందుకు మార్గం ఆసియా దేశాల బృందం ఏర్పడటం ఒక తెలివని సింహళప్రధాని పర్ జాన్ కొటేలవల అన్నారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ప్రపంచం రెండు ముక్కలుగా చీలిపోయివున్నందువల్ల, ఆ రెండు ముక్కలూ కూడా గౌరవించి, గణించేటటువంటి ఇట్టి బృందం తలఎత్తటం అవసరమని ఆయన అన్నారు. ఆసియా దేశాల పునరుజ్జీవనానికి ఈ ప్రాంతంలో శాంతి అత్యవసరం. ఈప్రాంతంలోని ప్రజాస్వామ్య దేశాలన్నిటిలోనిబాధ్యతాయుతులంతా ఈ ఉద్దేశంతో నే వున్నారు. ఈ ప్రాంతి సమస్యలు ఈ దేశాల పరస్పర సహాయంవల్లనూమాత్రమే పరిష్కారం అవుతాయి. అందుకు మనం చిత్తశుద్ధితో ప్రయత్నించి, ఎవరో వచ్చి మనకు బదులు ఆ పని చేయాలని కూర్చోకుండా మనమే ముందిడుగు వేసినట్లు ఇతర ప్రపంచానికి చూపించగలిగితేనే అది పరిష్కారమవుతాయి. మన భవిష్యత్తు దయాధర్మ బిక్షాలమీద, విదేశీ యుద్ధనౌకలరాకమీద, పాయుధశక్తిని విస్తారంగా ఏర్పరచుకోవటం మీద ఆధారపడదు మన ప్రస్తుత ఆర్థిక స్థితిలో పెద్ద పెద్ద పేలుళ్లు, సైనిక వ్యయం ఏ దేశమూ భరించలేదని వృథాభారం అవుతుంది. పైగా ఇందువల్ల ఆర్థికాభివృద్ధి కుంటుపడి, ప్రజలదైన్యం అధికమవుతుంది. కనుక ఆసియా వాసులు ఎట్టి అనుమానాలు, అవిశ్వాసాలకు ఆస్కారం లేకుండా చేసుకోవటానికి స్వేచ్ఛగా మనసిచ్చి మాట్లాడుకోవటం అవసరం అందుకనే నేను ఇండోనీషియా, బర్మా, భారత, పాకిస్తాన్, సింహళ ప్రధానులు సమావేశం కావాలని సూచించాను. ఆసియా భవితవ్యం ఈ దేశాల పరస్పర సహకారం, సహాయాలపైనే ఆధారపడి వున్నది తన విముక్తికోసారి తానే చూసుకోవలసిన తిరుణం ఆసియాకు అవన్నమైంది ఈ ప్రధానుల సమావేశం మనం, మన మనుషుల మళ్లీ చుట్టు నుట్ట మన్నవి. పత్రులను గ్రహించే వున్నామనీ, మనకు చైతన్యమున్నదనీ చాటుతుంది. మనం చేయవలసింది మన దేశాలలో ఉత్పత్తిని పెంపొందించుకొని ప్రజల కనీసావసరాలైన తిండి, బట్ట, ఇల్లు సమకూర్చుకోవటం అని ఆయన అన్నారు

"పంచవర్ష ప్రణాళిక సమన్వయించి దేశంలో నిర్మాణమైన, లేక నిర్మాణమౌతున్న ప్రాజెక్టుల ప్రగతిని చూస్తే మన దేశం గర్వించదగును. సమాజ, జాతిసౌధ కేంద్రాలవల్ల దేశంలో చాలుగోవంతుప్రజ లాభం పొందుతున్నారు ఈఉద్యమాలు ప్రజల దౌత్యాన్నాన్ని చూరగొన్నవి భారత దేశ ఆరోగ్యసౌభాగ్యానికి ఈపంచవర్ష ప్రణాళికను అన్ని పార్టీలవారు గౌరవించి అమలు జరపాలి"

శ్రీమతి దుర్గాబాయి ఇల్లా చెప్పారు. "ఆడవాళ్లు ఇంటిదగ్గిర ఏమి పని చేస్తారో, పురపాలకసంఘాలు గ్రామాల్లో ఆ పనులు నిర్వహించాలి శ్రీ తేవఇంటివి చక్కగా, అందంగా పరిశుభ్రంగా ఉంచుకోవడం తెలిస్తే పురపాలకసంఘాన్ని కూడా బాగా నిర్వహించగలరు మన దేశంలో మహిళలు మంచిపనుర్తతగలవారు దేశ నిర్మాణానికి వారిసేవను మనం గైకొనాలి ఆడవాళ్లను నమ్మి వారికి ప్రధానమైన బాధ్యతను అప్పగించాలి."

ఒరిస్సా గవర్నరు

కుమారస్వామి రాజాగారి నియామకం:

రాష్ట్రపతి భవన్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18: శ్రీ కూచిపాటి జగన్నాథ కుమారస్వామిరాజాగారిని ఒరిస్సా గవర్నరుగా రాష్ట్రపతి నియమించారని నేడు రాష్ట్రపతి భవన్ ప్రకటన వెల్లడించింది

ప్రస్తుత గవర్నరు ఫజల్ అలీగారు రాష్ట్ర పునర్నిర్మాణసంఘ అధ్యక్షులుగా నియమింపబడ్డారు.

సైగాన్, జనవరి 18: ఫ్రెంచి సేవలు ఈశాన్య లావోస్-వియాం పరిసరాల్లో వీట్మిన్‌లు ఆక్రమించుకున్న థాకెక్ పట్టణానికి 18 మైళ్ళదూరం వెళ్ళినట్లూ, ఇంతవరకూ వీట్మిన్‌లవల్ల ఆటంకం మేమీ కలగనట్లూ నేడు ప్రకటించబడ్డది.

నిన్న ఫ్రెంచి సేవలు లావోస్ ప్రభుత్వకేంద్రం వియన్‌తియాన్‌కి దక్షిణంగా 125 మైళ్లదూరాన ఎదురుదాడి జరిపినవి ఈ వారంలో మధ్య లావోస్ ప్రాంతంలో తిరిగి పోరాటం చెలరేగవచ్చునని తెలుస్తున్నది.

ఆర్థికంగా వెనుకబడివున్న దేశాలకు సహాయం

అమెరికా తన మిగులు పంటను పంపాలని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సూచన

వాషింగ్టన్, జనవరి 18: దేశంలో పంటలో అదనంగా మిగిలివున్న పదుకులో కొంతభాగాన్ని ఆర్థికంగా వెనకబడివున్న మిత్రదేశాలకు సహాయం క్రింద పంపడానికి తనకు అధికారాన్ని ఇవ్వవలసిందని అమెరికా అధ్యక్షుడు ఐజన్‌హోవర్ కాంగ్రెస్‌ను ఆర్థికదళగలరని వ్యవసాయ మంత్రి ఎజ్రా బెన్‌సన్ నేడు వెల్లడిచేశారు.

అమెరికాలో ఇట్టి మిగుళ్లు ప్రభుత్వం గుదాంలుగా 6500 మిలియన్‌ల డాలర్ల విలువ చేసేవని వున్నాయి ఇవిగాక ఐజన్‌హోవర్ ఏమన్న అవసరం ఏర్పడుతుందేమోనని బజార్లలో మరో 250 మిలియన్‌ల డాలర్ల పదుకులు కొని నిల్వచేయదలచుకుంటున్నాడు ఇక ఈ నిల్వల్లోంచి, ఇతర దేశాలసహాయం నిమిత్తం ఎంత ఎంత ఉపయోగించదలచింది, ఎట్లు ఉపయోగించదలచింది. ఈయన నేడు గురువారం వాడు కాంగ్రెస్‌కు పంపించే సందేశంలో వివరిస్తాడు. బెన్‌సన్ చెబుతున్నదాన్నిబట్టి ఐజన్‌హోవర్ ఇట్టి సహాయం నిమిత్తం 1000 మిలియన్‌ల డాలర్ల పదుకును మొత్తం పదుకులోంచి కేటాయించవచ్చునని తెలుస్తున్నది. ఈ 1000 మిలియన్‌ల డాలర్లను మూడు సంవత్సరాలలో ఈ సహాయం నిమిత్తం వినియోగించవచ్చునని, ఇది యిప్పుడు అమెరికా చేస్తున్న పాంతరిక సహాయ పథకాలకు అనుసంగికంగా వుంటుందని గూడా తెలుస్తున్నది

రైల్వేలలోదూరప్రయాణీకులసంఖ్య తగ్గుదల

నగర పరిసరాల్లో ప్రయాణీకులసంఖ్య హెచ్చుదల

బొంబాయి, జనవరి 18. సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ హీరాపత్రిమ రైల్వేజనరల్ మేనేజరు ముఖ్యాగారులు తమ చేతి యిక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ 1953 లో రైళ్లలో దూరప్రయాణం చేసేవారిసంఖ్య తగ్గిందనీ, నగర పరిసర రైళ్లలో ప్రయాణం చేసేవారి సంఖ్య హెచ్చిందని చెప్పారు.

దేశమునందలి ఆర్థిక మాంద్యమే దూర ప్రయాణీకులసంఖ్య తగ్గడానికి కారణమని వారు తెలిపారు.

1939 లో నగర పరిసరరైళ్లలో 8 కోట్ల 35 లక్షలమంది ప్రయాణం చేసివుండగా 1951 లో 8 కోట్ల 71 లక్షలమంది, 1952 లో 14 కోట్ల 51 లక్షలమంది, 1953 లో 14 కోట్ల 69 లక్షలమంది ప్రయాణం చేశారని సెంట్రల్ రైల్వేజనరల్ మేనేజరు తెలిపారు.

ఇప్పటున్న బళ్లతో నగర పరిసర రైళ్లను యెక్కువతడవలు నడప వీలు లేదనీ, కొత్తరైళ్లకు అర్డరు యిచ్చారని యిద్దరూ చెప్పారు

రైల్వేలలో అధికారుల అవినీతిని అరికట్టడానికి కృషి జరుగుతున్నదని తెలిపారు.

సమితి సియుమాపళి సవరణ కృషికి డలెస్ హర్షం

వీటో అధికారంప్రధాన లోపమని అమెరికా-విదేశాంగకార్యదర్శి ఉద్ఘాటన

వాషింగ్టన్, జనవరి 18: విశ్వరాజ్యసమితి పరిగా పనిచేయటానికి గల ప్రధానాటంకం భద్రతామండలి వీటో అధికారమేనని, ముఖ్యంగా రష్యా ఈఅధికారాన్ని తరచుగా ఉపయోగించటంవల్ల సమితి తన బాధ్యతలను నిర్వహించలేకపోతున్నదనీ అమెరికా విదేశాంగ మంత్రి డలెస్ నేడిక్కడ సెనేట్ విదేశీవ్యవహారాల కమిటీలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

సోవియట్ వీటో ప్రయోగంవల్ల ఆస్ట్రియా, కాంబోడియా, సింహళం, ఫిన్లండ్, బర్, ఇటలీ, జపాన్, లోర్దాన్, దక్షిణ కొరియా, లావోస్, లిబియా, నేపాల్ వాట్సుగిల్, వీట్నాంలకు సమితిలో ప్రవేశం లేకపోయిందని ఆయన అన్నారు. వెనా ప్రవేశానికి తమ ప్రాతికూల్యతను సమర్థించుకుంటూ సమితి ప్రాథమిక సూత్రాదలను కూడా పాటించని దేశాలకు సమితి సభ్యత్వం లభించదగదని అన్నారు.

సమితి ప్రణాళిక సవరణ ప్రయత్నాలకు ఆయన మద్దతు నిచ్చుతూ, ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన అణుశక్తి బ్యాంకును అందులో ఏర్పాటు చేయాలనీ, భద్రతామండలిలో వీటో అధికారాలను పరిమితం చేయాలనీ సూచించారు. ముఖ్యంగా కొత్తపథ్యాలను కేర్చే సందర్భంలోనూ, తగాదాల పరిష్కార సందర్భంలోనూ వీటో అధికారం చెల్లకుండా చేయాలని ఆయన అన్నారు.

సవరణ విధానంపట్ల సమితి వైఖరి మీద వస్తున్న విమర్శలలోకొంత సహేతుకత మేనని డలెస్ అంగీకరిస్తూ, మొత్తం మీద సమితి ఇప్పటివరకూ సాధించిన అంశాలను ఈ కింది విధంగా పేర్కొన్నారు (1) ఇజ్రేల్-అరబ్ యుద్ధ విరమణ (2) పర్షియానుంచి సోవియట్ సేనల ఉపసంహరణ (3) గ్రీసుకు సహాయం (4) కొరియా రిపబ్లిక్ (దక్షిణకొరియా) స్థాపన (5) ఇండోనీషియా రిపబ్లిక్ స్థాపన (6) లిబియా రాజ్య నిర్మాణం (7) కొరియాలో పాయుధ దురాక్రమణ ప్రతిఘటన.

రాజప్రముఖ్ ప్రసంగానికి కృతజ్ఞత

బెంగుళూరు, జనవరి 18. మైసూరు శాసనసభలో రాజప్రముఖ్ గావించిన ఉపన్యాసానికి కృతజ్ఞతను తెలియజేసే తీర్మానాన్ని సభవారు ఇవాళ ఆమోదించారు ప్రతిపక్షంవారు తెచ్చిన సవరణను సభవారు తోసివేశారు

ఫిబ్రవరి 7 వ తేదీన కృష్ణానది రెగ్యులేటర్-బ్రిడ్జికి శంకుస్థాపన

అధ్యక్షుడు రాజన్‌బాబు జరిపే సూచన: విజయవాడలో సన్నాహాలు

(ఆంధ్రపత్రిక కలేఖరి)

విజయవాడ, జనవరి 18: విజయవాడదగ్గర కృష్ణానదిపై రోడ్డుబ్రిడ్జి రెగ్యులేటరుకు ఫిబ్రవరి 7 వ తేదీన శంకుస్థాపన జరుగుటకు నిర్ణయింపబడినదని తెలుస్తున్నది :

ఇందులో భారత అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాదుగారు గాని, ప్రధాని నెహ్రూగారి రావలయునని ఉద్దేశింపబడినది, ఫిబ్రవరి 7 వ తేదీ వాటికి పండితనెహ్రూ తిరువాన్కూరు కొచ్చిన్‌లో ఎన్నికల పరంధంలో మునిగివుండుట వలన, అధ్యక్షులు రాజేంద్రప్రసాదు రాగలరని భావించబడుతున్నది

ఫిబ్రవరి 7 వ తేదీన శంకుస్థాపన జరుగుటకు అవసరమైన సన్నాహాలు జరుగుతున్నవి.

అధ్యక్షు, ప్రధానులలో ఎవ్వరు వస్తున్నదీ యితమిద్దంగా నిర్ణయం కావలసిన శంకుస్థాపన జరిపినట్లు వేయబడు శిలాఫలకములను యిద్దరి పేరున రెండు విడివిడిగా తయారు చేయబడుతున్నవి. (స్వ. వి.)

పురపాలక సంఘాలను మహిళలకు అప్పగించాలి

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ సూచన

మధుర, జనవరి 19: దేశంలోని పురపాలకసంఘాలన్నిటిలో సభ్యురాండ్రు అడవాళ్ళే ఉండాలని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ (ప్లానింగ్ కమిషను సభ్యురాలు) ఇవాళ ఇక్కడికి వచ్చిన సందర్భంలో తెలియజేశారు. గాంధీగ్రామంలో జరిగిన బహిరంగ సభలో సందవర్ష ప్రణాళికనుగూర్చి ఆమె వివరించారు

శ్రీమతి దుర్గాబాయి ఇల్లా చెప్పారు. "ఆడవాళ్లు ఇంటిదగ్గిర ఏమి పని చేస్తారో, పురపాలకసంఘాలు గ్రామాల్లో ఆ పనులు నిర్వహించాలి శ్రీ తేవఇంటివి చక్కగా, అందంగా పరిశుభ్రంగా ఉంచుకోవడం తెలిస్తే పురపాలకసంఘాన్ని కూడా బాగా నిర్వహించగలరు మన దేశంలో మహిళలు మంచిపనుర్తతగలవారు దేశ నిర్మాణానికి వారిసేవను మనం గైకొనాలి ఆడవాళ్లను నమ్మి వారికి ప్రధానమైన బాధ్యతను అప్పగించాలి."

"పంచవర్ష ప్రణాళిక సమన్వయించి దేశంలో నిర్మాణమైన, లేక నిర్మాణమౌతున్న ప్రాజెక్టుల ప్రగతిని చూస్తే మన దేశం గర్వించదగును. సమాజ, జాతిసౌధ కేంద్రాలవల్ల దేశంలో చాలుగోవంతుప్రజ లాభం పొందుతున్నారు ఈఉద్యమాలు ప్రజల దౌత్యాన్నాన్ని చూరగొన్నవి భారత దేశ ఆరోగ్యసౌభాగ్యానికి ఈపంచవర్ష ప్రణాళికను అన్ని పార్టీలవారు గౌరవించి అమలు జరపాలి"

"పంచవర్ష ప్రణాళికలో సంఘసేవా కార్యక్రమాల నిమిత్తం 2,069 కోట్లలో రూ 500 కోట్లు కేటాయించబడింది విదేశంలో వైనాఇంతపనిజరిగిందా ? 480 సంఘసేవా కార్యక్రమాలకు ఇంతవరకు దా 16 లక్షల 71 వేల గ్రాంట్లు ఇవ్వబడినవి మార్పిలోపల మరి తొమ్మిది లక్షలు వెచ్చింపబడగలవు మధ్యతరగతి కుటుంబాలకు సహాయపడటానికి మధుర పురపాలక సంఘంవారు తమ పరిశ్రమలు ప్రారంభించాలి ఢిల్లీలో 500 మంది మహిళలకు ఇండస్ట్రియల్ పని లభించే ఏర్పాట్లు చేయగలిగాము పాడుపు చేయడంలో శ్రీలు బాగా కృషి చేయాలి."

నేడే చూడండి
సరికొత్తగా...
అంతా మనవాళ్ళే!

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ పుష్య బ॥ ప్రథమ 1954 సం॥ జనవరి 20 బుధవారం బు॥ ప్రథమ వ 8.28 ఆ॥ తె 6.36 తర్వాత బా 6.48 ల 8.30 కు.

బు॥ ద్వితీయ జనవరి 21 గురువారం గు॥ ద్వితీయ వ 9.14 శు॥ 24.0 తర్వాత బా 7.31 ల 9.14 కు.

ఆంధ్రపత్రిక

ఒకరికేమని తొలగించిన కలగన
ముద్రియము వన ముదలుగల కగల
కౌరులకి కనిపేయుటకి కరాయుటకు
పరమదర్శకమగుటం కెంగ్. (మహాకవి)

శ్రీ విజయ సం॥ పుష్య బ॥ ప్రథమ

బుధవారం

నదీ లోయల ప్రాజెక్టుల నిర్మాణం

నదీలోయల ప్రాజెక్టుల నిర్వహణకు మంత్రులతో ఒక సంస్థను, ఇంజనీర్లతో ఒక సంస్థను ఏర్పాటుచేయడాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ గుల్జరీలాల్ నందాగారు వెల్లడించారు అధికారోన్మత్తదృష్ట్యానేగాక, పరిశ్రమల అభివృద్ధి, స్థానదృష్ట్యాకూడా ఈ నదీలోయల ప్రాజెక్టుల నిర్మాణం శీఘ్రంగా పూర్తికావలసి వున్నది. ఒక్కొక్క ప్రాజెక్టుకు ఒక్కొక్క ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయడం సాధ్యనీయమని లోగడ కేంద్రప్రభుత్వం భావించింది. కాని 'దామోదర్ వాలీ కార్పొరేషను' పని చేస్తున్న తీరు చూస్తే, అట్టి ప్రత్యేక కార్పొరేషన్ల వియోగమే కంటే మాత్రం చాలదనీ, అట్టి కార్పొరేషన్ల కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయడానికి మరొక సంస్థ అవసరమని తోస్తున్నది.

వివిధ నదీలోయల ప్రాజెక్టుల నిర్మాణక్రమాన్ని నిర్ణయించడం అత్యంత ప్రధానమైన విషయం. కృష్ణా, గోదావరీ ప్రాజెక్టులలో ఏ ప్రాజెక్టును ముందు ప్రారంభించి తే రాష్ట్రానికి, దేశానికి ఎక్కువ ఉపయోగకరంగా వుంటుందో రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేకుండా వున్నది అంతేగాదు. కృష్ణానదీలోయ అభివృద్ధికి సంబంధించిన మూడు ప్రాజెక్టులలో ఏ ప్రాజెక్టును ముందు ప్రారంభించాలన్న విషయంపైకూడా ఆంధ్ర ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైన అభిప్రాయం ఇంతవరకూ లేదు కనుకనే నందవర్మ ప్రణాళికలో కృష్ణానదిపై ఒక ప్రాజెక్టును చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించి వున్నప్పటికినీ, రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒకేడజను ప్రాజెక్టులను సూచించి, ఆ ప్రాజెక్టులలో ముందు చెనుకల నిర్ణయాన్ని ప్లానింగ్ కమిషన్ కే వదలివేసింది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అవసరాలను తెలుసుకొని, వాటిలో ఏప్రాంతం అవసరాలను ముందు తీర్చవలసివున్నదో గ్రహించగల అవకాశం ప్లానింగ్ కమిషన్‌కు గాక రాష్ట్ర ప్రభుత్వానికే విశేషంగా వున్నది కాని మన రాష్ట్ర ప్రభుత్వం స్వీయబాధ్యతలను గుర్తించి వర్తించగల శక్తిని, సామర్థ్యాన్ని ఇంతవరకూ పొందలేదు.

ఈ లోపాలన్నింటినీ పరిహరించి దేశంలోని వివిధ ప్రాంతాల అవసరాలను ఆకళింపు చేసుకొని, వివిధ ప్రాజెక్టుల ప్రయోజనాలను పరిశీలించి ముందు చెనుకల క్రమాన్ని నిర్ణయించడానికి అన్ని రాష్ట్రాల ప్రతినిధులు గల ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం. ఈ సంఘం కేవలం ప్రాజెక్టులను పరిశీలించి నిర్మాణ క్రమాన్ని నిర్ణయించడంతో తృప్తి చెందక, తన నిర్ణయాలు ఏ విధంగా అమలు జరుగుచున్నదీ గమనించుతూ వుండటం కూడా అవసరం. ఈ సంఘం పరోక్షంగా ఈ ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతను వహించవలసి వుంటుంది ఈ సంఘం సూచనలను గమనించి వాటిని అమలు జరపడానికి శాసనసభ్యులు దర్యలు తీసుకునేందుకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా నియమించగలమని శ్రీ నందా సూచించారు. మంత్రివర్గ ఉపసంఘాలనేవిరికి పని శీఘ్రంగా జరగదు మంత్రివర్గ ఉపసంఘం, ఇంజనీర్ల సంఘంవారి ప్రతిపాదనలపై, అంతిమ నిర్ణయం చేయడానికేగాక, ఇంజనీర్ల సంఘ నిర్ణయాలను అమలు చేయడానికి ప్రయత్నించాలి అందుకు అవసరమైన దర్యలను మాత్రమే తీసుకోవాలి

ఈ రెండు సంఘాలు, తమ బాధ్యతలను నిర్వహించ కల్గిన వివిధశాఖల నదీలోయల ప్రాజెక్టుల నిర్మాణం ఒక పథకాన్ని అనుసరించి ప్రారంభమై పూర్తి కాగలదు.

సింహళ-భారతఒడంబడిక

మూడు రోజుల సంప్రతింపుల ఫలితంగా సింహళ భారతీయ సమస్యపై ఈ రెండు దేశాలకూ ఒడంబడిక కుదిరింది సర్ జాన్ కొటెలవాలా, సింహళ ప్రధానమంత్రి అయిన సప్పట్నుంచీకూడా, ఈ సమస్యను ఏదోవిధంగా పరిష్కరించివేయగలనని ప్రకటిస్తూ వచ్చారు పాకిస్తాన్, భారతదేశ ప్రధాన మంత్రులతో సంప్రతింపులకుకొలంబోనుంచి బయల్దేరేముందు, ఢిల్లీ చేరిన వెంటనే వారు సింహళ భారతీయ సమస్యపై ఒప్పందం కుదరగలదని ప్రకటించారు సింహళ ప్రధాన మంత్రి సుహృద్భావాన్ని ప్రదర్శించగా భారత ప్రధానమంత్రి విశేష ఔదార్యాన్ని చూపినారు. అందువలన నే ఢిల్లీ సంప్రతింపులు ప్రారంభం కావడంతో నే ఫలప్రదమైనవి. కాని ఈ ఢిల్లీ ఒప్పందం సింహళ భారతీయ సమస్యను పరిష్కరించలేదు సింహళ భారతీయులకు ఇది సమ్మతంగాదు

ఈ సమస్య ఇప్పటికీ పదిపదిహేను సంవత్సరాలుగా రెండు దేశాల నాయకులనూ కలవరపెడుతున్నది దాదాపు ఎనిమిదిలక్షలమంది సింహళ భారతీయులను అయోమయ స్థితిలో వుంచింది. అప్పట్నుంచీ ఎన్ని ప్రయత్నాలు జరిగినా ఈ సమస్యమాత్రం పరిష్కారం కాలేదు. సర్ జాన్ కొటెలవాలాకు పూర్వం సింహళ ప్రధానమంత్రిగా వుండిన డిఎస్ సేనానాయకేగారు భారత ప్రభుత్వాధినాయకులను గానీ, సింహళ భారతీయుల అభిమతాన్నిగాని గమనించకుండా భారత పాకిస్తాన్ పౌరసత్వ చట్టాన్ని తయారుచేశారు.

ప్రస్తుతం ఢిల్లీలో జరిగిన ఒప్పందం ఈ సమస్యను మార్చడంలేదు. సింహళంలోని భారతీయులను ఈఒప్పందం మూడుతరగతులుగా విభాగిస్తున్నది పౌరసత్వ శాసనం ప్రకారం సింహళ పౌరులుగా రిజిస్టరైనవారు మొదటివర్గం. వీరి ప్రస్తుతస్థితికి ఎలాంటిభంగమూ రాదు. వీరిని వదలివేసినా ఇంకా దాదాపు నాలుగు లక్షలమందిస్థితి అయోమయంగానే వుంటుంది వీరు సింహళ పౌరులుగా రిజిస్టరు కావడానికి రెండేండ్ల గడువును ఢిల్లీ ఒప్పందం నిర్ణయించింది ఈ గడువులోగల వీరందరూ రిజిస్టరు కావడానికి తగిన చదువుపాయాలను కల్పించవలసిన బాధ్యత సింహళ ప్రభుత్వానికి లేదు వీరే తాము సింహళ నివాసులమని ఋజువు చేసుకోవలసి వుంటుంది ఈనిబంధనల ప్రకారం సింహళ పౌరసత్వాన్ని పొందలేని వారందరూ సింహళానికి అక్రమంగా వలసవచ్చినట్లే పరిగణింపబడుదురు వీరందరూ భారతదేశానికి తిరిగి వెళ్లవలసివారే.

సింహళ భారతీయ సమస్యపై ఇంతవరకూ ఈ రెండు దేశాలకూ సమాధానం కుదరకపోవడానికి రిజస్టరు కాకుండా వుండిపోయిన భారతీయుల భవిష్యత్తుపై ఇరువైపులకూ అంగీకారం కుదరకపోవడమే ప్రధాన కారణం భారత ప్రధానమంత్రి ఈ విషయమై పట్టుబట్టకపోవడంవల్ల నే ఇప్పుడు ఈ సమస్యాపరిష్కారం సాధ్యమైంది ఇది సింహళ భారతీయులకు తృప్తికరంగా వుండకపోవచ్చును. కాని దాదాపు ఒకటిన్నరలక్షలమందికి భారతదేశంలో పునరావాసం కల్పించడంతో సింహళంలో వుండిపోయిన భారతీయుల సమస్యలు పరిష్కారమైపోయే అవకాశం వున్నప్పుడు, భారత ప్రభుత్వం అందుకు సమ్మతించడమే మంచిది. రెండులక్షల మందికి భారత ప్రభుత్వం పునరావాసం కల్పించలేకపోయినా, ఇవన్నీ ఎలా వున్నా ఆసియా రాజ్యాలన్నీ అనేక విషయాల్లో ఏకవిధాన్ని అనుసరించవలసి వున్నప్పుడు వాటిమధ్య స్నేహసంబంధాలు పెంపొందుటకు ప్రతిబంధకాలుగావుండే అట్టి సమస్యలను, కొంత త్యాగం చేయడం అవసరమైనా, పరిష్కరించివేసుకోవడం అవసరం అదృష్టితో ఈ ఒప్పందాన్ని సాధించినందుకు సింహళ, భారత ప్రధానమంత్రులు రిరువురూ అభినందనీయులు.

కళ్యాణీ కాంగ్రెసుకు ప్రధాని ప్రయాణం

త్రోవలో అలహాబాదులో స్వాగతం

అలహాబాదు, జనవరి 19: కళ్యాణీ వెళ్ళుతూ ప్రధాని పండిత నెహ్రూ బిరూపంలో నేటి ఉదయం యిక్కడికి వచ్చారు. గవర్నరు, కాంతిమంది మంత్రులు, ఉన్నత సివిల్ మిలిటరీ అధికారులు చాలామంది స్థానిక కాంగ్రెసు ప్రముఖుల విమానాశ్రయంలో వారికి స్వాగతం చెప్పారు.

పండితుడు పరామర్శ అనంతరం భద్రతాదికి వెళ్లి కొంత కాలమైన తరువాత మేళాప్రాంతము పందిళ్ళ కేంద్ర 'కంట్రోలు రూమ్'కు వెళ్లారు. కుంభమేళకు తయారు చేసిన పథకాలను అధికారులు ప్రధానికి చూపారు. 'కంట్రోల్ రూమ్' ఎలా పని చేస్తున్నదీ ప్రధాని తెలుసుకున్నారు. అక్కడి నుండి ఒక జీపులో త్రివేణీ సంగమానికి వెళ్లారు. త్రివేణీ ప్రయాణీకుల సమూహం వారికి జయజయధ్వానాలతో స్వాగతం చెప్పారు.

పంచవర్షప్రణాళికమొదటిమూడేండ్లలో సాధించిన విశేషాలు

వ్యవసాయక, పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి పెరిగి ధరలు అదుపులోకి వచ్చినవి

న్యూఢిల్లీ, జనవరి 18: పందవర్ష ప్రణాళిక మొదటి మూడు ఏండ్ల నిర్వహణలో దాని తక్షణ లక్ష్యాలు చాలవరకు సాధింపబడినవని ప్లానింగ్ కమిషనువారు ప్రచురించిన సమీక్షవల్ల తెలుస్తోంది.

ఈ మూడేండ్లలో సాధించిన విశేషాలు: (1) వ్యవసాయక, పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల. (2) ధరల పరిస్థితిని అదుపుచేయుటం. (3) స్థిరమైన ఆర్థికవ్యవస్థను స్థాపించుట.

1952 58 లో ఆహారధాన్యాల ఉత్పత్తి 1950-51 లో కంటే 44 మిలియన్ టన్నులు పెరిగింది. పత్తి నూలు 1950-51 లో 1179 మిలియన్ పౌండ్లు కాగా 1952-58 లో 1450 మిలియన్ పౌండ్లకు పెరిగింది జూట్ మిల్లుబట్ట విషయంలో ప్రణాళిక కాలానికి పెట్టుకొన్న 4700 మిలియన్ గజాల ప్రాప్యం దాదాపు సాధించబడుయింది.

ఇనుము ఉక్కు ఉత్పత్తి విషయంలో ప్రభుత్వ ఉక్కు కర్మాగారాపాపనకు జర్మన్ కంపెనీతో ఒడంబడిక చేసుకోవడమైంది త్వరలో ఇనుము ఉక్కు కంపెనీ, భారత ఇనుము ఉక్కు కంపెనీ, మైసూరు ఇనుము ఉక్కు కంపెనీల విస్తృతి కార్యక్రమాలు చాలా ముందుకు వెళ్ళాయి.

సిమెంటు ఉత్పత్తి 1950-51లో 2.69 మిలియన్ టన్నులు కాగా 1952 58లో 8.8 మిలియన్ టన్నులకు హెచ్చింది

చిత్తరంజన్ ఇంజన్ కర్మాగారం ఈ కాలంలో ఉత్పత్తి ప్రారంభించి అప్పటికే 100 ఇంజన్లను నిర్మించింది.

విశాఖపట్నంలోని హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో ప్రణాళిక రెండేండ్లలో కి 8000 టన్నుల కిడలు 6 నిర్మించ బడ్డవి.

ఈ మూడేండ్లలో ప్రణాళిక క్రింద దాదాపు పన్నెండు కోట్ల ఖర్చు తేలుతుంది. మొదటి ఏడాది అనగా 1951.52 లో 261.5 కోట్లు, రెండవ ఏడాది 828.5 కోట్లు ఖర్చు అయింది. ఈ యేడాది (1953-54) 418 కోట్లు అవుతుంది. ఈ మూడేండ్లలో రాష్ట్ర ప్రభుత్వాల అదనపు పన్నుల ద్వారా 80 కోట్లు రాబట్టాయి. ఇకమీదట ఇంకా మరుగా ప్రణాళికలను అమలు జరపవలసివుంది కనుక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా ఎక్కువ డబ్బు అవసరంగా రాబట్టవలసి వుంటుంది. ఈ కాలంలో కేంద్రం రాష్ట్రాలకు 188 కోట్లు ఇచ్చింది. ఇందులో 168 కోట్లు ఋణంగా. విదేశాలనుంచి లభించిన సహాయం 188 కోట్లు. ఇది అమెరికా నుంచీ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ లతో సహా కొలంబో పథక దేశాలనుంచీ, ఫోర్డ్ ఫౌండేషన్ నుంచీ, వార్సునుంచి వచ్చింది. అంతర్జాతీయ బాంకునుంచి ఋణరూపా సహాయం కొంత సహాయం చేకూరింది.

ఈ మూడేండ్లకాలంలో సాధించబడిన ముఖ్యమైన విశేషాలు. 5 లక్షల ఎకరాల భూమి భూసంస్కరణలకు కేటాయించబడింది. 1.5 మిలియన్ ఎకరాల భూమి నదీ ప్రాజెక్టులవల్ల పొలాలకు వచ్చింది. 4,25,000 కి॥లో వాట్ల విద్యుచ్ఛక్తి అదనంగా ఉత్పత్తి అయింది. 1952 ఆఖరు వరకూ మైనర్ ఇరిగేషన్ పనులు జరిగి 2.5 మిలియన్ ఎకరాలకుసరిపడు నీరు కలిగించబడింది. సింధ్రీ ఎరువుల ఫాక్టరీ నిర్మాణం పూర్తికావటంతో అమ్మోనియా పరిశ్రమ ఉత్పత్తి 1951 లో 46,804 టన్నులున్నది. 1952-53 లో 3,52,000 టన్నులకు పెరిగింది. మొదటి 2½ ఏండ్లలో 1751 కాలీలు, 12,770 బాగసు నిర్మింపబడ్డవి. జాతీయరహదారులకు 240 మైళ్ళ రోడ్డు మొదటి రెండేండ్లలో, పూర్తిఅయినవి ఇంకా 450 మైళ్ళ మేర రోడ్డు వేయబడుతున్నవి. 17 కొత్త పంచవర్షాల కట్టడమయింది. ఇంకా 30 కట్టబడుతున్నాయి రాష్ట్రాల అధీనంలో 7,200 మైళ్ళ రోడ్డు వేయటమో బాగుచేయటమో జరిగింది.

ఇటలీలో ప్రభుత్వ నిర్మాణ కలాపం

పాన్‌ఫానీ నాయకత్వాన కొత్త మంత్రివర్గం

రోమ్, జనవరి 18: ఇటలీలో కొత్తప్రభుత్వాన్ని క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీనాయకుడు ప్రొఫెసరు అమింటోర్ ఫాన్‌ఫానీ నేడు ఏర్పాటు చేశారు.

ఈ ఏర్పాటుతో జనవరి 16 నెలా ప్రభుత్వం రాజీనామాతో ఏర్పడిన కాబినెట్ ప్రతిష్టంభనం తొలగిపోయింది.

ఇప్పుడు ప్రధాని అయిన ఫాన్‌ఫానీ 42 ఏండ్ల వయస్సుగల ఆర్థిక శాస్త్రాధ్యాపకుడు తన పార్టీలో అన్ని వర్గాలకు తృప్తికరమైన విధంగా తమ మంత్రివర్గాన్ని నిర్మించారు.

మద్యనిషేధం రద్దు చేయరాదు

ప్రభుత్వానికి పశ్చిమ కృష్ణాకాంగ్రెసు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 18: "మద్యనిషేధ చట్టమును రద్దు చేయరాదు ప్రజలచే ప్రశంసించి, ఆదుర్బుతో ప్రభుత్వం జడపడడం అని నిలిపకం" అని పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గంవారు మొన్న మధ్యాహ్నం శాసనసభ వెంకటరత్నంగారి అధ్యక్షతన పనూ చేశామై, ఆంధ్ర ప్రభుత్వానికిసూచిస్తూ తీర్మానం చేశారు.

మద్యనిషేధంవల్ల, జనబాహుళ్యము ముఖ్యంగా కార్మికులు చాలా బాధపడారని, కొందరు పారాబట్టీలు పెట్టి దొంగతనంగా పారా అమ్ముతున్నారు కాబట్టి మద్యనిషేధాన్ని కట్టుదిట్టంగా అమలుజరపడానికి బదులు రద్దు చేయాలనడం సమంజసంగా దని, కొన్ని రాజకీయ పార్టీలు స్వప్రయోజనం కోసం, ఈచట్టాన్ని రద్దు చేయాలని కృషిలో అందోళన పాగిస్తున్నవని, ప్రభుత్వం ఈ ఆందోళనకు లొంగరాదని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

లోగడ అధికారపక్షాలలో నియమింపబడిన కమిటీల ద్వారా అని లేనిపోట్ల కొత్తకమిటీలు వేసి, మద్యనిషేధచట్టము అయ్యప్రదమనునట్లు ప్రచారంచేయించాలని కోరారు.

కాంగ్రెసు సేవకులు తమ గ్రామాలలో మద్యనిషేధాన్ని గురించికూడా ప్రచారంచేయాలని విజ్ఞప్తి చేయడమైనది.

జిల్లా రాజకీయ పాఠశాలలను ఎప్రిల్ నెలలో 15 రోజులు జరిపి అందులో శాఖాకాలో 100 మందికి మించకుండా (విద్యార్థులు సహా) 500 మంది కార్యకర్తలను తయారు చేయటకు నిశ్చయించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయుటకు అధ్యక్షులకు అధికారమిచ్చారు.

రొంపేరు భూముల పంపకం

రెవెన్యూ మంత్రికి ప్రగడ కోటయ్యగారి విజ్ఞప్తి

కర్నూలు, జనవరి 18. శ్రీ ప్రగడ కోటయ్య ఎం. ఎల్. ఎ. గారు, యిలా వేశ, రెవెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డి గారిని సందర్శించి, రొంపేరు బంజరు భూముల పంపిణీ విషయంలో ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి రావలెనని విన్నవించారు.

భూములను అక్రమించుకొన్నవారి మధ్య క్రమంగా తగాదాలు పెరుగుతున్నవని, కొన్ని సందర్భాలలో దౌర్జన్యాలు గూడా జరుగుతున్నవని, పేదవ్యవసాయదారులను సహకార సంఘాలు యేర్పాటుచేసి 99 ఏళ్లపాటు యీ భూములను కౌలుకి అప్పజెప్పాలని కోటయ్యగారు సూచించారు. ఈ భూములకు పాసు పుస్తకాలు కల్పించడానికయ్యే ఖర్చుమొత్తమును, ధాన్యరూపంలో ప్రభుత్వం రైతులవద్ద నుండి వసూలు కావలసి వస్తుందనీ కూడా కోటయ్యగారు సూచించారు.

బంజరుభూములను పేద వ్యవసాయదార్లకు పంచిపెట్టే విషయం ప్రభుత్వం, ఒక విధానాన్ని అవలంబించ దలచిందని, ఆ విధానం క్రింద రొంపేరు భూములను, ప్రస్తుతం ఆక్రమించుకొని ఉన్నవారిలో అర్హులైనవారికి యివ్వడం జరుగుతుందని, యీ కౌలుఖరులుగా ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావచ్చునని రెవెన్యూ మంత్రి కోటిరెడ్డిగారు చెప్పారు.

గృహనిర్మాణ సహకార సంఘాలకు అప్పుగా రెండు లక్షలు మంజూరు

కర్నూలు, జనవరి 19: రాష్ట్రంలోని గృహనిర్మాణ సహకార సంఘాలకు గాను, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ అర్థభాగంలో రెండు లక్షల రూపాయలు అప్పుగా ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసిందని సహకార సంఘాల రిజిస్ట్రార్ కె. యస్. సుబ్రహ్మణ్యంగారు ఇవాళ ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ప్రభుత్వం కలుగజేసిన ఈ సదుపాయాన్ని పద్మనియోగ పరుచుకో గలిగే విధి ప్రాంతాలలో గల ఇండస్ట్రియల్ కంటియరకు తగ్గకుండా ఆ సంఘాలను రిజిస్ట్రార్ ప్రకటించారు.

20 వేల చేనేత కార్మికులకు సహకార సంఘాలలో సభ్యత్వం

ప్రాథమిక సహకార సంఘాలను గూడా 700 కి పెంచాలని నిర్ణయం

కర్నూలు, జనవరి 19: వచ్చే పంచవర్షం (1955) మార్చి నెలాఖరుకల్లా సుమారు 20 వేలమంది చేనేత కార్మికులను సహకారసంఘాలలో చేర్చుటకు, ప్రాథమిక సహకారసంఘాల సంఖ్యను గూడా 650 నుంచి 700 కి పెంచుటకు ఆంధ్ర రాష్ట్ర సహకార శాఖ నిర్ణయించిందని, సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు యివాళ పత్రికా విలేఖరులతో చెప్పారు.

రాష్ట్రంలో ఉన్న మొత్తం 8 లక్షల మగ్గాలలోనూ, 108000 మాత్రమే సహకార సంఘాలక్రిందకు వచ్చాయని, ఎక్కువ మంది చేనేతవారిని సహకార సంఘాలలో చేర్చ స్కీములతోపాటు, చేనేతవారికి సంవత్సరం పొడుగునా చేతినిండా పనికల్పించడానికి అనేక స్కీములు ఆలోచనలో ఉన్నవని, ప్రాంతీయ మార్కెటింగ్ అభివృద్ధిని యిదివరకే నియమించడమైందనీ, ప్రత్యేక బ్రహ్మణ్యంగారు విలేఖరులతో చెప్పారు.

గ్రామప్రాంతాలలోనూ, పట్టణాలలోనూ, చేనేతవస్త్రాలను ప్రజాదరణ పొందేట్లు చేయడానికి యీ అభివృద్ధి పథకాలు రూపొందించడం జరిగింది

కార్పొరేషన్ చేనేత బోర్డువారు అదనంగా యీ పథకాలను చేనేత వస్త్రాలు దిగుమతి చేయడం, యేర్పాటు చేయడానికి, యిదివరకు రెండు తీర్మానాలలోనూ, రాజమండ్రి లోనూ ఉన్నవని చెప్పారు. ఈ దిగుమతి ప్రాథమిక సంఘాలలో ఉత్పత్తి అయిన వస్త్రాలకొని, యీ రాష్ట్రంలో నూ, యితరరాష్ట్రాలలోనూ, ఉన్న చేనేత వస్త్ర విక్రయశాలలకు సంపుతామని తెలియజేశారు. అధునిక మైన చేతి పరికరాలు, మగ్గాలు వగైరా వప్పయిచేసి, చేనేత వస్త్రోత్పత్తి అధికం చేయాలని ఆలోచనలో ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యంగారు చెప్పారు. చేనేత వస్త్రాల నిడికం గురించి ప్రచారం చేయడానికి కొత్తరకాల డిజైనులు ప్రజలకు ప్రదర్శించడానికి అ. భా. చేనేత బోర్డు వారు అన్ని పంచాయతీ సమితులకు సంవత్సరానికొకటి చొప్పున ఒక ప్రదర్శనశాల ఏర్పాటుచేయనున్నదని తెలియజేశారు.

కర్నూలు, జనవరి 19: వచ్చే పంచవర్షం (1955) మార్చి నెలాఖరుకల్లా సుమారు 20 వేలమంది చేనేత కార్మికులను సహకారసంఘాలలో చేర్చుటకు, ప్రాథమిక సహకారసంఘాల సంఖ్యను గూడా 650 నుంచి 700 కి పెంచుటకు ఆంధ్ర రాష్ట్ర సహకార శాఖ నిర్ణయించిందని, సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు యివాళ పత్రికా విలేఖరులతో చెప్పారు.

రాష్ట్రంలో ఉన్న మొత్తం 8 లక్షల మగ్గాలలోనూ, 108000 మాత్రమే సహకార సంఘాలక్రిందకు వచ్చాయని, ఎక్కువ మంది చేనేతవారిని సహకార సంఘాలలో చేర్చ స్కీములతోపాటు, చేనేతవారికి సంవత్సరం పొడుగునా చేతినిండా పనికల్పించడానికి అనేక స్కీములు ఆలోచనలో ఉన్నవని, ప్రాంతీయ మార్కెటింగ్ అభివృద్ధిని యిదివరకే నియమించడమైందనీ, బ్రహ్మణ్యంగారు విలేఖరులతో చెప్పారు.

గ్రామప్రాంతాలలోనూ, పట్టణాలలోనూ, చేనేతవస్త్రాలను ప్రజాదరణ పొందేట్లు చేయడానికి యీ అభివృద్ధి పథకాలు రూపొందించడం జరిగింది

కార్పొరేషన్ చేనేత బోర్డువారు అదనంగా యీ పథకాలను చేనేత వస్త్రాల దిగుమతి, యేర్పాటు చేయడానికి, యిదివరకు రెండు తీర్మానాలలోనూ, రాజమండ్రి లోనూ ఉన్నవని చెప్పారు. ఈ దిగుమతి ప్రాథమిక సంఘాలలో ఉత్పత్తి అయిన వస్త్రాలకొని, యీ రాష్ట్రంలోనూ, యితరరాష్ట్రాలలోనూ, ఉన్న చేనేత వస్త్ర విక్రయశాలలకు సంపుతామని తెలియజేశారు. అధునిక మైన చేతి పరికరాలు, మగ్గాలు వగైరా వప్పయిచేసి, చేనేత వస్త్రోత్పత్తి అధికం చేయాలని ఆలోచనలో ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యంగారు చెప్పారు. చేనేత వస్త్రాల నిడికం గురించి ప్రచారం చేయడానికి కొత్తరకాల డిజైనులు ప్రజలకు ప్రదర్శించడానికి అ. భా. చేనేత బోర్డు వారు అన్ని పంచాయతీ సమితులకు సంవత్సరానికొకటి చొప్పున ఒక ప్రదర్శనశాల ఏర్పాటుచేయనున్నదని తెలియజేశారు.

తుంగభద్ర ప్రాజెక్టు క్రిందసాగు

రైతులకు చేయవలసిన సహాయంపై అధికారుల చర్చలు

కర్నూలు, జనవరి 19: తుంగభద్ర ప్రాజెక్టుక్రిందగల ఆయకట్టును పొలములోకి చేసటంలో రైతులకు సాయపడటానికి అవసరమైన విధానాలను గురించి పరిశీలించడానికి వివిధ శాఖల ప్రధానోద్యోగుల సమావేశం ఈనెల 28 వ తేదీన ఆదోనిలో జరుగుతుందని అధికారికార్యాలయాలు తెలుస్తున్నది.

రాయలసీమ అభివృద్ధిబోర్డు కమిషనరు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు, సహకారసంఘాల రిజిస్ట్రార్ ఈసమావేశంలో పాల్గొంటారు. రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీయుత్తిఖాన్ అధ్యక్షతన సమావేశం జరుగుతుంది.

నెల్లూరులో దొంగతనం

గోపాలరెడ్డిగారి భార్య నగల అపహరణ

నెల్లూరు, జనవరి 19: నిన్నరాత్రి, రెడ్డిపాళెం గోపాలరెడ్డిగారి మామగారైన శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారింట్లో దొంగలు పడి తోడుకొని పోయారు.

గోపాలరెడ్డిగారి భార్య, తండ్రిగారి మేడ పైన తన గదిలో నిద్రిస్తుండగా, దొంగలు లోపల ప్రవేశించి, ఆమెను భయపెట్టి, వంటిమీద వున్న వెండి యూ. ఎ నిలువగల నగలు దొంగకిచ్చివేయడం. తలుగా పిల్లవాడు మేల్కొనివస్తు ప్రారంభించగా దొంగకాలికి బుద్ధి చెప్పారు.

పోలీసు వారు కేసు నమోదు చేస్తున్నారు. (స్వ. వి.)

అనకాపల్లిలో దొంగతనం

5 వేల రూ. ల ఆస్తి చోరీ

అనకాపల్లి, జనవరి 16: నిన్నరాత్రి శ్రీ కడియాలపెట్టి శ్రీ రామమూర్తిగారి ఇంట్లో దొంగలుపడి సుమారు 50 తులాల బంగారు వస్తువులన్నూ 800 తులాల వెండి వస్తువులన్నూ, 500/-లు నగదును దోచుకొని పోయారు. పోలీసు దర్యాప్తు జరుగుతున్నది. మొత్తం రు. 5000/-లు ఆస్తి పోయినట్లు అనుకుంటున్నారు.

ఈ వారంలోనే సుమారు 4 ఇండ్ల అనగా విజాజడ్డి బ్రదర్సు బోర్డులో పాలమర్రెట్టి జగన్నాథం భార్యా యొక్క 8 తులాల బంగారం వస్తువులను నిద్రసమయంలో దొంగలు కత్తిరించుకుపోయారు. (స్వ. వి.)

తూర్పుబెంగాల్ ఎన్నికల కోలాహలము

ప్రభుత్వ పక్షానికి 'ముస్లిమ్ ఐక్యరంగం' పోటీ

ఢాకా, జనవరి 18: ఫిబ్రవరి 15 వ జరుగనున్న తూ. బెంగాలు ఎన్నికలలో ఇస్లామ్‌కు ఉపద్రవం కలుగుతున్నదనే వివాదాలు, మతసమస్యలు తలయెత్తినవని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ ఎన్నికలలో ప్రభుత్వపక్షం వారితో బలవంతులైన ఫజ్లుల్ హక్కు సుహార్వర్దీ గారలు పోటీ చేస్తున్నారు. వీరిద్దరు ఐక్యముస్లిమ్ రంగమును స్థాపించారు.

ఫజ్లుల్ హక్కు-సుహార్వర్దీ ఐక్యరంగం హిందువుల సహాయం కూడదుతూ వుండడంవల్ల వారి తర్యలు ఇస్లామ్‌కు విరుద్ధంగా వున్నవని ప్రభుత్వపక్షంవారు అనగా ముస్లిమ్‌లీగ్లు లలో పలుచోట్ల చేస్తున్నారు. విభజనకు పూర్వం ఫజ్లుల్ హక్కు మిత్రేకు మంత్రివర్గంలో శ్రీ శ్యామప్రసాద్ ముఖర్జీని కలుపుకోవడం కూడా ఇస్లామ్‌కు విరుద్ధమైన తర్య అని ముస్లిమ్ లీగ్లు అంటున్నారు ఇస్లామ్‌కు అనుగుణమైన రాజ్యాంగ విధానాన్ని రూపొందిస్తామని, బెంగాలీని ఒక శాఖ భాష చేస్తామని ముస్లిమ్‌లీగ్లు జాగ్రత్తం చేస్తున్నారు.

దీనికి సమాధానంగా, ముస్లిమ్ లీగ్లు దుష్ట ప్రచారం చేస్తున్నారని, ఇస్లామ్‌కు విరుద్ధంగా చేస్తున్నారని ఐక్యముస్లిమ్ రంగంవారు అంటున్నారు. ముస్లిమ్‌లీగ్లు అధికారంలో వున్న పాకిస్థాన్ రాజకీయులలో ఒకటిగా చేయలేదనీ, తాము యిప్పుడు చెప్పుతున్నదానికి భిన్నంగా ప్రవర్తించారనీ ఐక్యముస్లిమ్ రంగంవారు అంటున్నారు.

ఈ ఎన్నికలలో పైవారలేగాక మరి ప్రాంతీయపక్షాలవారు పోటీ చేస్తున్నారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. తమకు, సంయుక్త నియోజకవర్గాలు కావాలని మైనారిటీలు కోరినప్పటికీ సంయుక్త నియోజకవర్గాలను యేర్పరచక ప్రత్యేక నియోజకవర్గాలు యేర్పరచడంవల్ల హిందువులు మరి ప్రాతినిధ్యానికి పోరాడవలసి వచ్చిందని ఈ పరిశీలకులు చెప్పుతున్నారు. ఎన్నికల పోరు కడు చెలుపల పెర్గుతున్న ఉధృతి ముస్లిమ్ వర్గాలు హిందువుల సహాయాన్ కోసం పూనులాడుతున్నారని, గ్రామప్రాంతాలలో హిందువులపై అన్ని పక్షాల ముస్లిములు గౌరవం పున్నదని కొంతమంది ప్రముఖ మైనారిటీ జాయకులు తెలిపారు.

పాకిస్థానులోని రాష్ట్రాలన్నిటికంటె తూర్పు బెంగాలు పెద్దది. పాకిస్థాను మొత్తం జనాభాలో సగంమంది తూర్ప

దక్షిణాఫ్రికా జైళ్ళు

యూరోపియనేతర ఖైదీలపట్ల హింసాకాండ

జోహాన్స్‌బర్గ్, జనవరి 17: దక్షిణాఫ్రికా జైళ్ళలో యూరోపియనేతర ఖైదీలను ఏ విధంగా హింసిస్తారో మూడేండ్లు ఆ జైళ్ళలోపల పార్టీగా పనిచేసిన గెర్రీ బోథా ఒక పత్రికకు తెలియజేశారు.

యూరోపియనేతర ఖైదీలు జైళ్ళలోకి వలిసప్పుడు వారికి నిబంధనలు, ప్రవర్తనావియుక్తులు తెలియచేయటం కూడా దెబ్బలు, తిన్నులజ్జారాలే పట్ల ఇట్లా జరగటం ఎన్నో సార్లు చూశాను. ఏ ఖైదీఅయినా లొంగేందుకు తిరిగాడంటే అతన్ని చంపివేశారన్నమాటే బోథా అన్నారు. ఈ పార్టీర్ల బరువుతీయం ఖైదీలను హింసించడమేనని, పెద్ద ఉద్యోగులు తమ భేదాలచ్చినప్పుడు ఫిర్యాదులు చేయవద్దని, చేస్తే తిర్వాత తమకు నష్టం జరుగుతుందనీ వారు ముందుగానే ఖైదీలకు తెలియచేస్తారనీ" ఆయనన్నారు.

మహాత్మాగాంధీ కుమారుడు మణిలాల్ గాంధీ, ప్రముఖ గ్రంథకర్త ఫ్రెడ్‌రాట్రూస్ ఈ జైళ్ళలోని స్థితిగతులనుగురించి ఇదివరకే విమర్శ చేశారు. దక్షిణాఫ్రికా న్యాయశాఖ మంత్రి తమ ఆరోపణలను తామే విశ్వసించిందులుకుని అన్నారు. కాని తిన్నట్లు ఫిర్యాదులు అరుదుగానైనా కాబట్టి లేదనీ, వచ్చినప్పుడూ పూర్తిగా దర్యాప్తులు జరపించి ఖైదీని బాధించిన వట్లు తేలిన వార్డరుకు తగినశిక్ష విధిస్తున్నారనీ అన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్.

(స్థాపితము: 1908)

1954 జనవరి 25 తేది సోమవారం

బెంగుళూరు

(పృథ్వీ బిల్డింగ్స్, కెంపగౌడ రోడ్డు) నందు మై బ్యాంకు ప్రారంభించబడును.

మాత్యు యస్ డి'సౌజ, జనరల్ మేనేజరు.

న్యూస్ ప్రింటు వేలము

ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా దేశాల్లో తయారైన 220కి తక్కువ న్యూస్ ప్రింటు ఈనెల 27వ తేది బుధవారం ఉదయం 10-30 కి ముద్రాసు, 2/16, జోన్సు రోడ్డు నందు కాక్టస్ పెట్టెన్సువారి జవాబుదారీమీద మ్రోగ కంపెనీ వారిచే వేలములో విక్రయింపబడును.

పెండరు నోటీసు

జొన్నవాడ పంచాయతీకి కొలంపిలియా తిరువన్నమలై వివరించిన పాలసులు ఇప్పటికి చేయుటకుగాను 30-1-1954 తేదీ మధ్యాహ్నము 3 గంటలలోగా పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారిచే సీలు చేయబడ్డ పుచ్చుకొనబడును.

(1) 4 దజన్ల పేరు పుడ్ లేక గక్ బ్రాండీ బర్నర్లు నెం. 8, జంకు లేకుతో తయారుకొబడ్డ బుడ్డీలు (Oil cans) కొనుగోలుతో పని.

(2) 1 గ్రోసు ఫైన్ గ్లాసు చిమ్నీలు నెం. 4 మరియు 1 డజను పత్తులు కట్టలు-పైబర్నర్లకు సరిపోవునవి

(3) 3 డజన్ల లాంతర్లు 14' × 12', జంకు సీటుతో తయారు కొబడ్డవి. గాజులు లేకుండా, మరియు 2 డజన్లు యిత్తడి ప్రేమలు పైభాగతిర్లకు సరిపోవునవి.

(4) 2 స్పేరయిర్లు డి డి టి. వగైరా జబ్బులకు 8 గాలనుకు సరిపడిన కలది-యిత్తడి లేకతో తయారు కొబడ్డది.

(5) 2 ఒంటెద్దు, కట్టె చక్రాల బండి, 6 అడుగులు ఎత్తుగల చక్రములు కలది.

షరతు:-ప్రతి టెండరుతో టి ఒక్కొక్క అయిటమునకు రు 20/- ధరావత్తు కట్టవలెను. యితర వివరములు, టెండరు కండిషనులు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవలెను.

జొన్నవాడ, 9-1-54 } టి చిన్నబాబు రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

రు. 7,00,000/- గెలవండి!

లేదా అర్థిక కొద్దీ అంతకు తక్కువ మొత్తాన్ని గెల్చుటకు మార్చి వెంబరిలో "డ్రా"అవై రు.1/8,రు.7/4లేక రు.14/4. వెంపండి ఇంగ్లీషులో స్వంత అడ్రసు గల కవరులోటి ఉత్తరం వ్రాయండి.

ఆర్ ఎస్ పవన్, 10, సింగరాచారి వీధి, తిరువళిక్కేణి, మద్రాసు-5.

నారసింహ లేహ్యము

నంగాను చేర్చబడినది మేహము, నిశ్శక్తత, నిస్సత్తువ, శుక్లస్పర్శము హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము-20 ఔన్సు డబ్బా రు 3-4-0 పోస్టేజి 15 అ పి పి.,కంపెనీ, "ఆయుర్వేదవిజ్ఞాన" కెరిదేవి, నెల్లూరు జిల్లా.

బందరు రేవు అభివృద్ధి అవకాశాలు

(1-వ పేజీ తరువాయి)

విశాలమైన స్థలం వున్నది హైకోర్టు ప్రాపకము తగినది కాబట్టి పరిశీలించ గోరుచున్నాము"

గవర్నరుగారు కృతజ్ఞత తెలుపుతూ యిలా అన్నారు:

"మీ పట్టణంలో డ్రెయినేజి స్కీము చాలాఖర్చు అవుతుంది స్కీము పూర్తికాగానే ఆర్థిక విషయాలను రించి ప్రభుత్వం ఆలోచిస్తుంది ఇదట వున్న రేవుకు చాలా అవకాశాలున్నాయి. సముద్రంలోకలిపే పాయ తరచు పూట పడుకుపోవడం దీన్ని తియ్యడంకోసం నిరంతరం ఖర్చు పెట్టవలసి వచ్చుచున్నది. కొంతకాలం క్రిందే దీనికి ప్రత్యేకించబడిన ఒక చిన్న డ్రెడ్జరును కొని యిక్కడ శాశ్వతంగావుంచే ఆలోచన జరుగుచున్నది.

ఇదివరకే అడ్డకట్ట పరిశీలనగురించి విన్నాను. దీనికి కొన్ని యిబ్బందులున్నవి. ఖరీదులు, ప్రభుత్వ ఖర్చుతో ఎక్కువ చేయవలసివచ్చు, పరిశీలన కమిటీ వారు కొంచెం ఆలోచించాలి గనుక అడ్డకట్ట పనులకు రాయబారకార్యాలయాలకు, వ్యాపార యేజన్సీలకు పంపుటకు ప్రభుత్వం తయారైనట్లు చేస్తున్నది.

స్థానిక సంస్థలు కాక్రి పరిపాలనా యంత్రాంగంలో అంతర్భాగమే వాటికి సంబంధించిన సమస్యలు జాగ్రత్తగా పరిశీలించాలి దీనికి సమయం కావలదు ప్రభుత్వం తన బాధ్యత వదలి వేస్తుందని భావించ రాదు. ఏ కొలుకూడా తప్పించుకోజాలదు ప్రజలు మీ ఎంచరాదు. ఇలా జరిగితే తగాదాలు, వర్గాలు, తిప్పలు పనిజరగదు. డ్రెయినేజి, నీటిసరఫరా స్కీములనుగురించి తెలుసు అయితే రాబడికి తగ్గటుగా ఖర్చు వుండాలి లేకపోతే స్వయంపోషకం కాలేదు. మీఖర్చుకు యింకొకసారి మరల అభివృద్ధిచేయాలి తెలిసి చూచి. జిల్లాకలెక్టరుగారు మీకు సహాయపడుతుంది. మీ అందరూ సమష్టిగా కృషిచేసి చక్కని భవిష్యత్తు నిర్మించుకోవాలి. మీ పట్టణం చాలా ప్రశస్తంగా వున్నందుకు అనందిస్తున్నాను గతంలోకు యిప్పుడుకూడ యీ పట్టణం ప్రాధాన్యతకలదే"

ఛైయిర్మన్ గారువందనములర్పించారు.

ఇతరసంస్థల సందర్శనం

పిదప గవర్నరుగారు ఆంధ్ర సెంటిఫిక్ కంపెనికి వెళ్లారు. అచట శ్రీ చలపల్లి రాజాబాబు, రామబాధబాబు, లక్ష్మీపతిగారు స్వాగతమిచ్చారు. పరిశ్రమ మేనేజరు శ్రీ పురుషోత్తమేశ్వరి తమగారు గవర్నరుగారికి కర్మాగారం చూపించారు. గవర్నరు అడుగుతున్న వివిధశాఖల పనులనుగురించి అవగాహన పరిచారు. పిదప శ్రీ పి. వి. సుబ్బారావుగారు తయారైన వస్తువులు చూపించారు.

అనంతరం గవర్నరుగారు హిందూ కళాశాల సందర్శించారు. డాక్టరు కె దిత్తనామూర్తి, ప్రిన్సిపాల్ గౌరీబాధ శాస్త్రిగారు స్వాగతమిచ్చారు. జాతీయ కౌన్సిల్ కోర్ వారు గౌరవ విద్యార్థి సంఘ జరిపారు. శ్రీ వి. నారాయణమూర్తిగారు స్వాగతపత్రం చదివారు.

పిదప గవర్నరుగారు మున్సిపల్ రహదారుల బంగళాకు వెళ్లారు. అచట శ్రీ మల్లికార్జునుడు (పబ్లిక్ ప్రాసిక్యూటరు) నరసింహారావు (ఛైయిర్మన్) డా॥ అమృతరామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, సనకా బుచ్చిబాబయ్య, యెరుకుసుయాడి శ్రీ మారిరావు, కె వి రమణయ్యనాయుడు గారి తో గోష్ఠి జరిపారు. (స్వ. వి)

న్యాయవాద సంఘ స్వాగతం

ఎట్టిన న్యాయవాది సంఘంవారు ఒక స్వాగతపత్రం సమర్పిస్తూ హైకోర్టు ప్రాపకము మచిలీపట్నం వుత్తిమ పట్టణం కాగలదనీ, చక్కని నీటి సరఫరా కలదనీ, హైకోర్టు దానికి సంబంధించిన సిబ్బందికి కావలసిన విద్యాధి వసతులు లభ్యం కాగలవనీ తెలిపారు. చాలకాలాక్రితం ధివసాలు నిర్మించ వాగ్దానమని సూచించారు. ఒకానొకప్పుడు వున్నతి న్యాయస్థానమైన సదర్ దివానీ అదాలత్ యీ పట్టణంలో వుండేదని కూడా పేర్కొన్నారు. శ్రీ త్రివేది అధ్యక్షతన ఆంధ్రరాష్ట్రం త్వరలో ఆంధ్ర రాజధానిని కాబట్టి ప్రథమ తేదికి హైదరాబాదులో కాగలదని ఆశిస్తున్నామని స్వాగతపత్రంలో వివరించారు.

మద్రాసు నగరంలో ప్రజారోగ్య స్థితి

మద్రాసు, జనవరి 19: మద్రాసు ప్రజారోగ్యశాఖ డైరక్టరు మద్రాసు నగరంలో జనవరి 2 వ తేదీతో అంతమైన వారంలో కలరా బుబోనిక్ తిరిగిందనీ, మరణాలేవీ లేవని తెలుపుతున్నారు. 40 మందికి మసూరి తిరిగిందనీ అందులో 5 గురు మరణించారనీ గూడా తెలియచేస్తున్నారు. 58 జనవరి 3 వ తేదీ నుంచి, డిసెంబరు 26 వరకు నగరంలో 40,97 మందికి కలరా కాగా 627 గురు మరణించారు. 467 మందికి మసూచిపోక 91 మంది మరణించారు పరిస్థితి అంతకంటేలో ఈ 12 మాసాలలో 46110 మందికి కలరా తిరిగి 22019 మంది, మసూచి 2705 మంది మరణించారు. గత సంవత్సరం చిన్నపిల్లలు మరణించడం గమనించదగినది.

సాయుధ పోలీసు దళాల పెంపుదల

ఆంధ్రప్రభుత్వ ఉత్తర్వు

[స్వకీయ విశేషము]

విశాఖపట్టణము, జనవరి 18 సాయుధ పోలీసుదళాలను 18 నుంచి 17 వరకూ పెంచనున్నట్లు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసింది

ఈ ఉత్తర్వుల ప్రకారము సాయుధ పోలీసుదళములకు రిక్రూటు మెంటు యథాతథంగా జరుగుతుంది.

ఇక్కడి కలెక్టరు శ్రీ మేజరు రెడ్డిగారు ఇక్కడి సాయుధ పోలీసు దళములను చాలా అదుపులో తీసుకువచ్చారు.

అదివరకు ప్రజలకు సాయుధ పోలీసుదళములంటే కొంచెం భయముగా వుండేది. ఇప్పుడదిలేదు.

జిల్లాకొక ఆయుర్వేద పాఠశాల

ఏర్పాటు చేయించాలని గవర్నరుకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విశేషము)

విజయవాడ, జనవరి 17: ఆంధ్రదేశంలో ప్రత్యేకంగా ఒక ఆయుర్వేద కళాశాలను, ప్రతి జిల్లాలోను ఒక ఆయుర్వేద పాఠశాలను నెలకొల్పాలని కోరుతూ, ఆంధ్ర ఆయుర్వేద వైద్య సంఘాల తరపున శ్రీ ఉరిటి సూర్యనారాయణ మొదలైన తెదితులు గవర్నరు శ్రీ వేదిగారిని కలుసుకొని ఒక విజ్ఞాపన చేశారు.

1938 సంవత్సరంలో ఆపు చేయబడిన ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషను పునరుద్ధరించ బడాలని, కనీసం భారత దేశంలోని యితర రాష్ట్రాలలో "బి" తరగతి వైద్యులుగా రిజిస్టరు కాబడిన ఆయుర్వేద వైద్యులను ఆంధ్ర ప్రభుత్వం "బి" తరగతి వైద్యులుగా గుర్తించాలనీ కూడ వినతిలో కోరారు

దేశీయ వైద్య మహాసభ

విజయవాడ, జనవరి 18: ఇరవై రెండవ దేశీయ వైద్యమహాసభ ఆంధ్ర రాష్ట్ర దేశీయ వైద్య మహాసభ యిలో నెల 30, 31, లేదీల్లో విజయవాడలోని గాంధిజీ మున్సిపల్ హైస్కూలులో శ్రీ వి. శే చువాయారు, వైద్యరత్నాకరాయణరావుగార్ల అధ్యక్షతన జరుగుతుందనీ మంత్రి శ్రీ పండితయ్యగారు రెండిటి బాధారణ పనూ వేళలను ప్రారంభించుటకు అంగీకరించారనీ, కె వి. శ్రీనివాసమూర్తిగారు శాస్త్రీయశాఖ పనూ వేళలనికి అధ్యక్షతన వహించెదరనీ, అభ్యర్థన సంఘాధ్యక్షులు డాక్టరు శ్రీ యస్.హనుమంతరావుగారు ప్రకటిస్తున్నారు.

కడప మున్సిపల్ కౌన్సిలు

సభనుంచి అసమ్మతిగా ముగ్గురి నిష్క్రమణ

కడప, జనవరి 19: మున్సిపల్ బడ్జెట్ అందవలసిన కొన్నిలు ఆమోదానికి ప్రతిపాదించేముందు గా, ఆ అంశాలను పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించాలని, కాముచేసిన కూడవకు పైర్మన్ ఒప్పుకొనకారణంగల్లి, ప్రతిపక్షపక్ష్యులు శ్రీనివాసాచారి, పయ్యావుల రహ్మాన్, అబ్దుల్ ఖాదర్, రెడ్డియ్య గారలు నిన్న కౌన్సిలు సమావేశం నుండి అసమ్మతి సూచకంగా నిష్క్రమించారు

సభా వేళానికి మహమ్మద్ రహీంతుల్లా అధ్యక్షత వహించారు. కొన్ని సవరణలతో బడ్జెట్ అందవలసిన కొన్నిలు ఆమోదించారు

(స్వ. వి)

ప్రభుత్వ న్యాయవాదుల సంఘానికి గవర్నర్ ప్రారంభోత్సవం

హోదాలతోబాటు బాధ్యతల, విషయంలో శ్రద్ధ వహించాలని న్యాయమూర్తి సత్యనారాయణరావుగారి సలహా

మచిలీపట్నం, జనవరి 18: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదుల సంఘానికి గవర్నరు శ్రీ త్రివేదీ నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

గవర్నరు శ్రీ త్రివేదీ, న్యాయ, ఆర్థికశాఖామంత్రి శ్రీ విశ్వనాథం, హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి సత్యనారాయణరావుగార్లు జిల్లాకోర్టు ఆవరణలోకి రాగానే జిల్లాజడ్జి శ్రీనివాస వరదాచారి, ప్రభుత్వ న్యాయవాది యం శేషగిరిరావు, న్యాయవాద సంఘాధ్యక్షులు టి వి. కృష్ణారావుగార్లు స్వాగతమిచ్చారు. శ్రీ శేషగిరిరావుగారు స్వాగత పత్రం చదివారు న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరావుగారు అభ్యర్థుతి వహించారు న్యాయవాద సంఘం తరపున గవర్నరుగారికి శ్రీ టి. వి. కృష్ణారావుగారు స్వాగతపత్రం సమర్పించారు.

గవర్నరుగారు తమ కృతజ్ఞత తెలియజేస్తూ న్యాయప్రదేశ్ లో క్రిమినల్, రెవిన్యూ కోర్టులలో తమ అనుభవాలను వివరించారు ప్రభుత్వమువకు తోడ్పడడం, పనిభారం తగ్గించడం ఆశయంగా పెట్టుకున్నదనుకు సంఘాన్ని అభినందించారు, పూర్వం పట్టాలు చాలత్వరగా జరిగేవనీ, యీ రోజులలో అలస్యం జరిగేదికాదనీ పైగా ఎక్కువ తికమక పడవలసిన చ్చేది కాదనీ అన్నారు.

హైకోర్టుగురించి మంత్రిగారున్నపుడు గవర్నరు తమ చిత్తశాదనీ, ఎట్లా వున్నా దీనితో యేమి సంబంధం లేకుండా న్యాయవాగుణ తమ బాధ్యతలు నిర్వర్తించుకుంటూ పోవాలనీ వుద్బోధించారు.

మంత్రి శ్రీ విశ్వనాథంగారు మహాసభను ప్రారంభిస్తూ ప్రభుత్వ న్యాయవాదులకు జీతాలు ఎక్కువ చేయడం యోగ్యతనుబట్టి జరుగుతుందనీ వారియొక్క బృందులపట్ల తమకు కూడుధూతి కలదనీ అన్నారు.

శాఖ్య అర్థికస్థితిగురించి ప్రస్తావిస్తూ రాష్ట్రానికి 2 కోట్ల రూ. లలోటు వున్నదనీ, 26 కోట్ల రూ. ల ప్రజాఋణం, యింకా 22 కోట్ల రూ. లు యిదివరకు ప్రారంభించ బడిన యిరిగేషన్, విద్యుచ్ఛక్తి, ప్రాజెక్టులు పూర్తిచేయడానికి కావలసివచ్చారు. ఖర్చుతోపాటు ఋణం పేరేందుడంలో అంతిమ భాధ్యత ప్రజలదేనని గుర్తుకు తెచ్చి అనవసరపు ఖర్చు విషయంలో ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు.

శ్రీ సత్యనారాయణరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు

గత నెలల వయస్సుగల మన నూతన రాష్ట్రం మన శక్తి పాలు కార్యాలను ఋజువు చేస్తున్నది. రాష్ట్ర సౌభాగ్యం పాధించుటలో న్యాయవాదులు తగిన పాత్ర నిర్వహించగలరని ఆశిస్తున్నాను. ప్రభుత్వ న్యాయవాదులు న్యాయ కార్యకర్తలు, ప్రభుత్వ అనుసంధాన వుద్యోగులు. మీ వృత్తి అత్యంత గౌరవప్రదమైనది. హోదాతో పాటు బాధ్యతలు కూడవున్నాయి మీ పౌరకార్యాలు, హక్కులు కోరేముందు బాధ్యతలు మరువరాదు. స్వర్గీయ సర్దార్ వల్లభాయ్‌పటేల్ చెప్పిన పట్టు ప్రాథమిక హక్కులు రాజ్యాంగంలో పరిరక్షించబడినాయి కాని ప్రాథమిక బాధ్యతలు కూడా వున్నాయని గుర్తించాలి. ఇది ముందందరికీ పరిస్తుంది రాజ్యాంగం కొత్తదికాబట్టి దరఖాస్తులకు, వాదనలకు తావిచ్చింది. సవరణలు జరిగినవి కృషిలో వీరికి బలేజులను పిల్లలు అడిగి తెలుసుకున్నారు.

కరాచీ ఫుట్‌బాల్‌జట్టుపై హైద్రాబాద్ గెలుపు

హైదరాబాదు, జనవరి 18: విశ్వ ఇక్కడ కరాచీ యంగ్‌మన్స్ స్పోర్టింగ్ క్లబ్బుతో డ్రా చేసిన హైదరాబాదు పోలీసుజట్టు ఈవేళ ఎక్సిబిషన్ ఫుట్‌బాల్ పోటీలో కరాచీజట్టును ఒకే ఒక గోలుతో ఓడించింది. గోలును ఇఫికార్ చేశాడు.

హైదరాబాద్ ఫుట్ బాల్ సంఘాన్ని సికింద్రాబాదులో ఎక్సిబిషన్ ఆటలాడేందుకు ఒక జట్టును పంపమని కరాచీ ఫుట్‌బాల్ సంఘం కోరింది. ఫిబ్రవరి మూడోవారంలో ఒకజట్టు సికింద్రాబాదు వస్తుంది. దానికి ఎస్. ఎ ఎస్ కోచింగ్ ఇస్తారు.

అనంతపురం టెన్నిస్

అనంతపురం, జనవరి 18: అనంతపురంలో టీస్ మెమోరియల్ ఎస్టేటు యేడవ అధ్యర్యాన ఓపెన్ టెన్నిస్ పోటీలు జనవరి 30 నుంచి ప్రారంభిస్తారు. ఫిబ్రవరి 22 వుదయం సింగిల్స్‌కు రు 5-0 0 డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌కు రు 10-0-0 ప్రవేశ రుసుము. దరఖాస్తులు టి. సుబ్రహ్మణ్యం, (కోర్యదర్శి టీస్ మెమోరియల్ ఎస్టేటియేషన్, అనంతపురం) గారికి పంపాలి.

వెస్టిండీస్-ఇంగ్లండ్ టెస్ట్ క్రికెట్

కింగ్ స్టన్, జనవరి 18: మొన్నటి మంచి ఇంగ్లండ్, వెస్టిండీస్‌ల మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్ క్రికెట్ పోటీలో ఇంగ్లండు ఈవేళ ముగింపు సమయానికి ఫాలో ఆన్ అయే పరిస్థితి ఏర్పడింది. వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్సులో చేసిన 417 పరుగులకు ఇంగ్లండ్ ఈవేళ సమాధానంగా 9 వికెట్ల నష్టానికి 168 పరుగులుమాత్రం చేయగలిగింది.

వెస్టిండీస్ నిన్న 407 పరుగుల చేసి ఈవేళ మరి 10 పరుగులకు ఆవుట యింది.

వెస్టిండీస్ 417;

ఇంగ్లండ్-బాట్సన్ (గోమెజ్) 3, హుట్టన్ (బారెంటీన్) 24, కౌడ్రే (రామధిన్) 81, కాంప్టన్ (బారెంటీన్) 18, (కన్నా రామధిన్) 16, టెయిలీ (అవుటు కాలేదు) 26, ఇరాన్స్ (బారెంటీన్)10, లాక్ (రామధిన్)4, కాడం (రామధిన్) 8, ట్రూమాన్ (గోమెజ్) 18, మూస్ (అవుటు కాలేదు)0, ఎక్స్‌ట్రాలు 16, మొత్తం 9 వికెట్లకు 168.

రేడియో

గురువారం, జనవరి 21 తేదీ

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం, 7 తెలుగువార్తలు 7-15 ముద్రాసు (వి) పరె, 7-30 ముద్రాసు పరె, 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు, 1 ముద్రాసు (వి) పరె, 1-30 ముద్రాసు (ఎ) పరె, 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 ముద్రాసు (వి) పరె, 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు.

సా॥ 5-30 వి. వి. కనకదుర్గ (రే), 6 సంగీతకచేరి, 6-15 ప్రాథమిక ప్రసారములు, జానపదగీతి, 6-30 శాస్త్రీయసంగీతం (రే), 6-30 (గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వార్తలు 7-15 (గ్రామస్థుల కార్యక్రమం, 7-30 గ్రామస్థుల (రే) 7-45 పురపాలకసంఘముల కృషి, (ప్రసంగం), 8 టి ఎస్. కృష్ణకుమారి, వయొలిన్5, 9 ఆంగ్లమున వార్తలు 9-15 గీతాలాపన: యం. వి. రమణమూర్తి.

ముద్రాసు (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం, 7 వాద్యసమ్మేళనం, 7-15 తెలుగున వార్తలు 7-30 కె బి చెల్లప్ప (గాత్రం), 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు(తెలుగు)1మహిళామండలి, 1-30 గీతమంజరి (రే) 1-40 హిందీలో వార్తలు 1-50 జానపదమంజరి (రే) 2 తెలుగున వార్తలు 2-10 ముద్రాసు (వి) పరె 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు (తెలుగు) 4-30 పాశ్చాత్య సంగీతం (రే)

సా॥ 5-30 వి. మాణిక్యం జానపదగీతం 6 ఆంగ్లమున వార్తలు 6-15 పి ఎస్ రాజలక్ష్మి (గాత్రం) 7 కాంకాటి నిలయ విద్యార్థులకు 7-15 తెలుగున వార్తలు 7-30 సివైతిత్యం వాయిలిన్(తెలుగు) 7-45 ముద్రాసు (వి) పరె 8-15 మాయావరం యస్. రాజం (గాత్రం) 9 ఆంగ్లమున వార్తలు 9-15 వేటకాని అనుభవాలు (ఆంధ్ర ప్రసారం) 9-30 ముద్రాసు (వి) పరె 10 పాశ్చాత్య సంగీతం (రే).

ముద్రాసు (వి)

ఉ॥ 6-55 ముద్రాసు (ఎ) పరె 7 తెలుగున వార్తలు 7-15 ఉదయగానము (రే) 7-30 ముద్రాసు (ఎ) పరె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1 గీతమంజరి (రే) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజరి (రే) 1-50 తెలుగున వార్తలు 2 ప్రిలూడ్ నిలయ విద్యార్థులకు 2-15 ఉన్నతపాఠశాలల విద్యార్థులకు 4-30 ముద్రాసు ఎ పరె.

సా॥ 5-30 ముద్రాసు (ఎ) పరె 6-15 యస్ కాళి చేణువు 6-30 (గ్రామస్థుల కార్యక్రమం, గీతాలాపి, 7-30 జీవితత్వం, పండితారాధ్య సంప్రదాయం (ప్రసంగం), వి. లక్ష్మీనారాయణ రావు, 7-45 ఉస్తాద్ ఫియాజ్ ఖాన్ (రే), 8 తెలుగు జానపద గేయాలు, 8-45 ముద్రాసు (ఎ) పరె, 9-30 టి యస్. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం), 10 బ్రోతలు కోరిన పాటలు (రే).

హైద్రాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ (రే), 7 తెలుగున వార్తలు, 7-15 టి సులోచన: వీణ, 7 30 మళయాళీ లేగ్ గీత్, 8 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు 8-30 యస్ ఆర్ జోషీ: భజనలు, 8-45 అబుల్ అజీజ్: జాజ్, ఘజల్.

మ॥ 12-30 హిందీ పుస్తకాలు (రే), 12-50 మరాఠీలో వార్తలు 1 స్త్రీ సంఘం, 1-30 వాద్యవారం, 1 50 తెలుగున వార్తలు

సా॥ 5-30 అబుల్ అజీజ్, జాజ్ ఘజల్, 5 45 ఎస్ ఆర్. జోషీ, భజనలు, 6 పారమార్థిక కార్యక్రమం (ఉర్దూ), 6-40 పౌనిక ప్రకటనలు, 6-45 (గామఫోన్, కొన్నపటం, 7-45 కన్నడమున వార్తలు, 8 ప్రజలకు విజ్ఞప్తి: హైదరాబాదు ఆరోగ్యమంత్రి పవాజ్ మెహ్దీ నవాజ్ జంగ్ (ఆంగ్ల ప్రసంగం) 8-15 మహమూద్ లేగ్: ఘజల్, గీత్, 8-30 ఎస్. ఆర్. జోషీ: భజనలు, 9 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 కవి సందేశం (సంగీతరూపకం), 10 టి. సులోచన: వీణ.

మద్రాసు ధరలు

మద్రాసు, జనవరి 19:

బంగారు-వెండి జీటిక్యాన్సులు 1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డుబొమ్మ పెట్రోమాక్సుతో సహా	రు. 56-8-0
పెట్రోమాక్సు తులం	రు. 85-8-0
యూస బంగారు	రు. 84-0-0
వీనుపెండి తులం100 కి రెడి	159-4-0
చిల్లర ధర	రు. 1-10-0

వెరుకశనగ:

(581 పా॥ 1-8 ఎస్టుకోస్టా కిడ్డం తులు మెషీన్- పెట్రోమాక్సుతో సహా) రు. 160-168

కేరుకశనగనూనె ఎస్టు పెల్లర్	బిలో8%
(500పా.) రెడి చిల్లరధర రు.	815-0-0
పెంకొయనూనె (87½ పౌనులు Kel)	
అంబుమార్కు	రు. 84-8-9
ఎం.ఎస్. బ్రాండ్ డబ్బా	84-8 9
రాజా బ్రాండ్	రు. 84-4-9

తిమ్మదం

500 పౌనులు Kel రాయన ఒకటికి	
తిరుపత్తూరు	రు. 265-0-0
తేలూరు బాటిలర్ బ్రాండ్ 87½ పా.	21-0-9

నంబదార

బిటిమ(తెల్లది) (3అందరు)	82-12-9
	88-0-9

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(పల్లయిదాదు సుబ్బా బుచ్చయ్యగారి వెంక టేశం.)

హైదరాబాద్, జనవరి 19:

బంగారం రు. 1-తి	84-4-0
వెండి 100 రు.	154 4-0
పసుపుపల్లా	110-140 0-0
పెసలు	88-0-0-84-12-0
కందులు	88-8-0-84-12-0
మినుములు	88-0-0-42-0-0
లంకలు	88-0-0-88-8-0
ఉలవలు	25-0-0-25-8-0
కందిపప్పు పెద్దది	48-0-0-50
కందిపప్పు చిన్నది	42-0-0-44
పెసరపప్పు	48-50
శెనగపప్పు	77-4-0-77-8-0
మినప పప్పు	58-60-0-0
ఆముదాలు	51-0-0-52-7-0
చింతపండు	105-180
మిర్చి	190-0-0-270-0-0
పసుపులు	50-54 8-0
ధనియాలు	6-8-0-8-8-0
ఆవాలు	9-8-0-9-12-0
ఉగడ్డలు	36-0-0-80-0-0
నువ్వులు	78-0-0-100

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 19 ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

వెండి (100 కు.)	158-0-0
బంగారం (1 కు.)	84-9-0
పాదరసం	56-8-0
కలకత్తా ధరలు: —	157-12-0
84-10-0 పాదరసం	57-0-0

"ఆసియాకు కావలసింది బుల్‌డోజర్లుగానీ; టాంకులు కాదు"

అమెరికా విధానంపై చెస్టర్ బౌల్స్ విమర్శ

న్యూయార్క్, జనవరి 18: "అమెరికా ఈనాడు ఆసియా దేశాలకు టాంకులను సప్లయి చేయటానికి ఇష్టపడుతున్నది నిజానికి ఆ దేశాలకు కావలసింది బుల్‌డోజర్లు పెన్సిలిన్ మాత్రమే" అని ఇండియాలో అమెరికా రాయబారిగా పని చేసిన చెస్టర్ బౌల్స్ పేడిక్కడి కెనడా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉద్ఘాటించాడు

"మనవా ప్రజల జీవిత ప్రమాణాలను అభివృద్ధి చేయటానికి కావలసిన అన్ని విధాలా సహాయాన్ని చేస్తున్నది కాని అమెరికా మాత్రం మిగిలిన దేశాల జీవిత ప్రమాణాలను ఎంతమాత్రం నిలబెట్టలేక పోయింది. చైనాకు రష్యా చేస్తున్న సహాయం పోలిస్తే, ఇండియాకు అమెరికా చేసిన సహాయం బహు స్వల్పం అదీగాక ఇండియాకు కావసిన సహాయంకూడా ఏమంతి ఎక్కువ కాదు ఐదేళ్ళలో దాదాపు 50 లేక 60 కోట్ల డాలర్లు (268 లేక 345 కోట్ల రూపాయలు) సహాయం లభించటం అనేది అంతేమాత్రం ఇండియా పైకి లాగలిగిందనే విధి ఆధారపడి ఉన్నది

చైనా, ఇండియాల పోటీ

మనం గుర్తించినా గుర్తించకపోయినా కమ్యూనిస్టు చైనా, ప్రజాస్వామిక ఇండియాల మధ్య ఆసియాలో పోటీ ఉన్నది ఇండియాలో ప్రజాస్వామ్యం భిన్నమయితే యావత్తు ఆసియాకుప్పకూలిపోతుంది ఇండియాలో ప్రజాస్వామ్యం విఫలమయితే యావత్తు ఆసియాకుప్

అజంతా సిగరెట్లు
అరవపైనది శ్రేష్ఠమైనది.

మెషినరీ

మావద్ద అమెరికను పేట్రను (స్ట్రాండు రాయి) బందరు పేట్రను మెల్లర్లు, ధాన్యం నపరేటర్లు, వాటరు పంపులు, చేదల మోటలు, ఫిల్టరు పాయింట్లు, చెరుకు గానుగులు (చిత్తూరుజిల్లాలో ఉపయోగించునవికూడ) బాగాకు జేరన్లు, బ్రైటు పాష్టింగ్లు, పేలింగు ప్రెస్సులువగైరాలు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి

జోడీ అప్పారావు
యింజనీరింగు వర్క్సు
పోస్టుబాక్సు, నెం 8, కాకినాడ.

మూర్ఛ-అపస్మారము శాశ్వతనివారణ! ఈ అద్భుత మైన మందు, జబ్బు వచ్చినవుడు క్షణమాత్రమైన 1½ నిల్చి పురుగు తుమ్ముతో కూడ్చి రోగి వెంటనే స్వస్థుడగును ఇంగ్లీషులో వ్రాయండి: Shri 108, Mahatma Ambar Das P O Chitrakot U P

కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీలకు గలుగు ఋతుశూల, ఋతిస్థ్రావ కాలందుట, అకాల విశిష్ట, మైథునాసక్తిగాను తక్కువగాను పోవుట, ఋతుమరోగము పంతాన హీనత, రక్తహీనత, మందబుద్ధి, మూతికావాతము, కీళ్ళ వాపులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీ సంబంధ్యాధులను అడచును

అమృత

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మందబుద్ధి, అజీర్ణము, కీళ్ల వాపులు, పోషకతనము, మేహప్రమేహము, ముఖసంకటము, విస్తుపు, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

అర్క

సర్వజ్వర నివారిణి

ఆహార, విహారఋతుభేద దోషంబులవలన అన్నాశయమునందు క్రిమికూటములేరి వలువిధములైన జ్వర రోగములు సంభవించుచున్నవి. వాతజ్వరము, పిత్తజ్వరము, కఫజ్వరము, సన్నిపాతజ్వరము మరియితర విషమజ్వరములను, కడుపులోప్లీహమును జ్వరగడ్డను తుదుర్చును

కేసరి కుటీరం
లిమిటెడ్
రాయపేట : మద్రాసు-14
తెనుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు.
శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు
విజయవాడ, సికింద్రాబాదు.



పిల్లల గ్రంథాలయాలు

ముద్రాసు ఆర్థిక మంత్రి ఉపన్యాసం

ముద్రాసు, జనవరి 19: రాష్ట్ర మంతటా కూడా పిల్లల గ్రంథాలయాలను స్థాపించ వలెనని అవి జయప్రదంగా పని చేయడంలో పిల్లల తల్లి తండ్రుల సహకారం అన్ని విధాలా అవసరమనీ, ముద్రాసు ప్రభుత్వ ఆర్థిక విద్యాశాఖా మంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు నిన్న హాయంత్రం మంగళవారంలో పిల్లల గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

విద్యా శాఖా డైరక్టరు శ్రీ మతి ఒ. సి. శ్రీనివాసన్ వ్యాఖ్యాన మిచ్చారు. గ్రంథాలయాల ప్రత్యేకోద్యోగి శ్రీ ఎం. ఆర్. వెంకటాచలి మొదలియార్ 1953 సం॥ర నివేదికను చదివారు. పిల్లల గ్రంథాలయానికి 4-14 వయస్సున్న మధ్యగల పిల్లలందరూ రావచ్చునని ఒక్క శుక్రవారంనాడు తప్ప మిగతా రోజుల్లో మధ్యాహ్నం 1 గం నుంచి 6 గం॥ల వరకు తెరవబడి ఉంటుందనీ, తెలియచేశారు. రూ. 1500 లు పుస్తకాలకు రూ. 1500 లు వసతి సౌకర్యాలకు మంజూరైనవనీ, 242 ఇంగ్లీషు పుస్తకాలు, 176 తమిళ పుస్తకాలు-40 తెనుగు పుస్తకాలు కొనబడినవి ఇందులో చిత్రాల సంఖ్య 560 ఈ పాలు గ్రంథాలయానికి వచ్చిన వారి సంఖ్య 17,292 'మురళి' 'తమిళ్' అనే వ్రాతప్రతులు నిర్వహింపబడుతున్నవి లాలు ప్రక్క నే ఆటస్థలం గూడా ఉన్నవి పిల్లలకు సంబంధించిన పుస్తకాలను ప్రచురణకర్తలు అధికంగా ప్రచురించాలన్నారు.

విద్యామంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు పిల్లలకు గ్రంథాలయాలు అవసరమనీ, కోమలములైన పిల్లల మనస్సులను చక్కగా తీర్చి దిద్ది పైకి తేవలసి ఉంటుందనీ అన్నారు. పట్టి సంస్థలు పట్నాల్లో నే గాక గ్రామాల్లోగూడా అవసరమని తెలియజేశారు. పిల్లల గ్రంథాలయానికి రూ 200/- 300/- మించి హెచ్చు ఖర్చు గా దనీ, ప్రభుత్వం ఉన్యయానికి పర్యాప్తాపూరకం చేసే భాలా ఖర్చు అవగలదనీ పిల్లల తల్లి తండ్రులు ఇందుకు సహాయపడాలనీ చెప్పారు. జెప్టీ డైరెక్టరు ఎం. డి. పాళీగారి అభివందనాల తర్వాతి, విశేష ప్రదర్శనంతో సభ ముగిసింది

మద్రాసు కౌన్సిల్

మద్రాసు, జనవరి 18: మద్రాసు కౌన్సిలు యీనాటి ఉదయం 11 గం॥ ఛేర్మన్ డా॥ పి. వి. రెడియార్ గారి అధ్యక్షతను సమావేశమై మద్రాసు రాష్ట్ర రైతుల ఋణబాధా తాత్కాలిక నివారణ చట్టమును దర్శించినది.

సెక్రటేరియట్ శాఖల మార్పులు

ప్రశ్నోత్తరముల కాలంలో శ్రీటి పురుషోత్తమ మొదల్యారు ప్రశ్నకు సమాధానంగా ఆంధ్రరాష్ట్రం విడిపోయిన కారణమున అవశిష్ట శిష్ట్రాన్ సెక్రటేరియట్ లోని శాఖల 12 నుండి 9 వరకు తగ్గింప బడినవనియు యీ ఏర్పాట్ల యొక్క వివరాలు ప్రభుత్వం ప్రకటించి సభ్యులకు యిదివరకే అందజేసినదని ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు చెప్పారు.

మూరిక పరిస్థితిలోగల పనికి అనుగుణ్యంగా వ్యయ కర్తవ్యము జరిగినదా యని శ్రీ మొదల్యారుగారు ప్రశ్నించగా ప్రభుత్వ పరిపాలనా వ్యయము దుబారా లేకుండా తగ్గించుట ప్రభుత్వం లక్ష్యమే అయినను, ఉద్యోగుల తొలగింపుల్ల వారికి కలిగే బాధను సాధ్యమైనంతవరకు లేకుండా చూడాలని కూడా ప్రభుత్వం ఉద్దేశ్యమని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రతి మంత్రి ఆధీనంలో గల శాఖలన్నీ ఒక శాఖగా చేర్చివేసి ఖర్చు తగ్గించుట సాధ్యం కాదాయని గౌరవ సభ్యుడు అడిగగా కొన్ని శాఖలకు ఒక కార్యదర్శిని నియమించడంగాని ఎన్ని శాఖలున్నవో అన్ని మంత్రులను నియమించడంగాని సాధ్యపడే విషయం కాదని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు. ప్రభుత్వ కచ్చేరీల పని తొందరగా పరిష్కారం అవటానికి రెడ్ టేప్ పద్ధతిని తొలగించి సులభ మార్గం అలోచించ కాదాయని గౌరవ సభ్యుడు అడిగగా ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ యిప్పటి పద్ధతి వల్ల సమస్యలు పరిష్కారం కావటానికి కొంత వ్యవధి తీసుకొనుచున్నప్పటికీ పొరపాట్లు అన్యాయము జరగకుండా చూడడం ముఖ్య కర్తవ్యమగు పని అందువల్ల ప్రస్తుత పద్ధతి కొంత వరకు అవసరమై యున్నదనిఅన్నారు

అమ్మకాల పన్ను

అమ్మకాల పన్ను ఒక స్థలంలో వసూలు చేయడమా లేక యిప్పటివలె ప్రతిపాయింట్లలో వసూలు చేయడమా అన్న విషయమై ఆలోచన జరిపి నిర్ణయం చేయుటకు మద్రాసు ప్రభుత్వం వారొక అధికారుల కమిటీ నియమింప గలదనిరవివిన్యా మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు ఒక ప్రశ్నకు సమాధానంగ తెలిపారు.

శ్రీ తిమ్మారెడ్డిగారు

కర్నూలు, జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల పరిపాలనా శాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గారు 21 వ తేదీ పోకచర్ల, అక్కడ పంచాయతీ బోర్డు కార్యాలయాలను తిరిగి చేస్తారు. అక్కడ నుండి కర్నూలుకు తిరిగివస్తారు.

చిత్రకారుల కర్తవ్యం

దివ్యజ్ఞానసమాజం అధ్యక్షుడు శ్రీ రామ్‌గారి ఉద్బోధ

ముద్రాసు, జనవరి 18: "ఏకో బహు రకమైన బాణీలో సుబాయాపరంగా బొమ్మలు వేయగలుగుతున్నందుకు మాత్రమే సంతోషించి పూరుకోక, చిత్రకారులైనవారు పరా పుతిహాసము కళాఖండాలను రచించడానికి ప్రయత్నిస్తూనూ వుండాలని" దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీరాం నిన్న హాయంకాలం మ్యూజియంలోని 'ఆర్టిస్టు అండ్ ఆథర్స్ ఎథోసియేషన్' వారు ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభించే సందర్భంలో అన్నారు. ఏ జాతి యొక్క జాగరికత్వేనా అజాతిలో వుండే కళలస్థాయినిబట్టే తెలుసుకోవచ్చునని, అందుచేత చిత్రకారులైనవారు ప్రజాభిప్రాయాలను ప్రతిబింబించటంతోనూ మాత్రమే ఆగిపోక, ప్రజా హృదయాన్ని నిత్యరూపితసత్యాలలో సందర్శింపచేసేవిధంగా చిత్రరచన సాధించాలనూ, తద్వారా ఆత్మికశాంతిని ఆత్మ వ్యక్తీకరణాన్ని సాధించాలనీ కూడా శ్రీరాం అన్నారు. భారతీయ జీవితంలో కళలద్వారా సాధింపదగిన పునరుజ్జీవనం యింకా రావలసివున్నదని జ్ఞానపరం చేస్తూ, అట్టిపరి జ్ఞానం అవతికాలంలో రావచ్చునని ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

హెచ్. వి. రామగోపాల్ గారు వందనాలు అర్పించారు.

ప్రదర్శనంలో శ్రీ పి. ఎస్. పణికర్, హెచ్. వి. రామగోపాల్, ఎల్. మునుస్వామి, పిల్లకొ వరదరాజాచార్, జైనాడిగర్, వై. వి. లక్ష్మీనారాయణ, ఆర్. కృష్ణారావు, కె. శ్రీనివాసులు ప్రభృతులు వేసిన చిత్రాలు మొత్తం అరవై దాకా వున్నాయి ప్రదర్శనం యీ 21 వరకు తెరచివుంటుంది.

బళ్లారి తాలూకా ఆంధ్రసభలకు మద్రాసు ప్రతినిధులు

మదరాసు, జనవరి 19: ఆంధ్ర రాష్ట్ర దక్షిణ పరిహద్దు కమిటీవారు శ్రీ బులుసు పాంబయూర్తిగారి అధ్యక్షతను మొన్న వారియింటిలో సమావేశమై యీ దిగువ తీర్మానాలను గావించారు.

(1) ఆంధ్రరాష్ట్ర దక్షిణ పరిహద్దు ప్రాంతాలలో నివసించే ప్రజలు ఆ ప్రాంతాలలో మహాసభలు బహిరంగ సభలు ఏర్పాటుచేసి ఆయా ప్రాంతాలవారి కష్టాలను గురించి ఆందోళన పొగించాలనీ న్యాయమైన చోట్లలో యీ సభలకు ఆంధ్ర మంత్రులు హాజరై యీ ఉద్యమాలకు చేయూతని విజ్ఞాలనీ పైకమిటీవారు కోరుతున్నారు.

(2) ఇండియా ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార కమిషను ఎదుట పరిహద్దు వివాదాంశములను గురించి వివరాలను తెలియజేయుటకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం నియమించే స్పెషలు ఆఫీసరు అయిన సలహా కమిటీతో ప్రజలు పర్యటనపై భాగిటా అంతినూ పేకరించి పనిలో సహకరించాలని యీ కమిటీ వారు విన్నవిస్తున్నారు.

(3) బళ్ళారి తాలూకా మొత్తమందు ఫిబ్రవరి 7 వ తేదీన జరుగనున్న బళ్ళారి తాలూకా ఆంధ్రమహాసభకు క్రియాయుతులు వి. లక్ష్మీనారాయణ కార్యదర్శి శ్రీ కె॥ శాస్త్రి, ఇ. వేణుగోపాలరెడ్డి, భట్టిప్రోలు హనుమంతరావు, సుందరరావు, గోతూరి సుబ్రహ్మణ్యం చెట్టి, వి. యస్. శర్మ, కె. ఎస్. శాస్త్రి, వి. నారాయణస్వామి నాయుడుగార్లను ప్రతినిధులుగా పంపడానికి సభవారు తీర్మానించారు

బందరులో సంక్రాంతి వుత్సవం

బందరు, జనవరి 14: స్థానిక లలిత కళాపరిషత్తు ఆధ్వర్యమున నిన్న మధ్యాహ్నం దుర్గామహాల్ లో జిల్లాజడ్జి టి. యస్. పి. వరదాచారి గారి అధ్యక్షతనున, గానసుధాకర మంగళంపల్లి బాలకృష్ణ మురళీగారు పాట కచ్చేరి చేసినారు. తిమ్మ సర్వశాస్త్రి గారు వాయులీనము, శ్రీవిడి హనుమంతరావుగారు మృదంగము వాయించారు పరిషత్తు కార్యదర్శి ఏ యస్ అవధానిగారు ఉపన్యసించుతూ, పరిషత్తు ఏవిధంగా పనిచేయుచున్నదని విన్నవించి హెచ్చుమంది సెంబర్లుగా చేరాలని కోరారు. పరిషత్తు అధ్యక్షులను మునిసిపల్ చైర్మన్ అయిన కె వరసింహరావుగారు పరిషత్తు ఆశయములను విపులీకరించుతూ, సాహిత్యము, సంగీతము, నాటకము ముఖ్య కళలపై పరిషత్తు పనిచేయుచున్నదనియు, ప్రతినెల ఒక నాటకం ప్రదర్శించుటకు, ఒక గానసభను జరుపుటకు కావలసిన ధన సహాయము తప్పక లభించగలదనియు చెప్పి, పరిషత్తువారి అహ్వానమును స్వీకరించి బాల మురళీకృష్ణ, సర్వశాస్త్రి, హనుమంతరావుగారలు సభ జరుపుటకు వచ్చినందుకు కృతజ్ఞతాభివందనము లర్పించుచూ, ఈ ముగ్గురికి మూడు వస్త్రాలను బహూకరించి సత్కరించారు. జిల్లాజడ్జిగారు ఉపన్యసించుచూ, పరిషత్తువారు చేయుకృషి ప్రశంసనీయమనియూ, సంగీతకళను వృద్ధి చేయుటకు ప్రయత్నములు జరుగవలెనని, ఆంధ్రలో పెక్కుమంది ఆపక్తిజాపగలరనీ అన్నారు.

(స్వ. వి.)

కళ్యాణీ కాంగ్రెస్ కార్యక్రమము

ఈ 23, 24 తేదీలలో బహిరంగ సమావేశాలు

కాంగ్రెస్ నగర్ (కళ్యాణీ) జనవరి 18: 59వ కాంగ్రెస్ మహాసభకు ఆహ్వాన సంఘమువారు తయారు చేసిన ఈ క్రింది కార్యక్రమమును ఏ. ఐ. సి. సి. కార్యదర్శి ఆమోదించారు.

జనవరి 19- సాయం 4.50 కి అధ్యక్షుని ఆగమనము జనవరి 20-ఉ. 9-30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు వర్కింగ్ కమిటీ సమావేశము. తిరిగి అపరాహ్నం 8 నుంచి రా॥ 7 వరకు వర్కింగ్ కమిటీ సమావేశము.

జనవరి 21- రాత్రి 8-30 కు కాంగ్రెస్ అధ్యక్షుని చేత కాంగ్రెస్ ప్రతిష్ఠాపనోత్సవము.

ఉ॥ 9-30 నుంచి అపరాహ్నం 1-30 కు కార్యవర్గ సమావేశము

యువజనసభ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు

విషయ నిర్ణయసభ అపరాహ్నం 3 నుంచి రా॥ 7 వరకు

యువజనసభ రాత్రి 8-30 నుంచి 11 గంటలవరకు

జనవరి 22 వ విషయ నిర్ణయసభ సమావేశాలు ఉ 9 30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు, తిరిగి అపరాహ్నం 3 నుండి రాత్రి 11 వరకు

ప్రదేశ్ కాంగ్రెసుకమిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఉ॥ 9 నుండి మధ్యాహ్నం 11 వరకు.

మహిళాసభ ఉ॥ 9 నుండి మధ్యాహ్నం 11 వరకు

అవసరమైన యితర విషయ నిర్ణయ సభ సమావేశము.

శిక్షణుల ఉత్సవము మధ్యాహ్నం 11 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు కాంగ్రెస్ బహిరంగ సమావేశం అపరాహ్నం 3 నుంచి సాయంత్రం 7 వరకు కాసనసభ్యులసభ రాత్రి 9 నుంచి 11 గంటలవరకు పండిత సెహ్రూ పాల్గొని సాంస్కృతిక ఉత్సవాలు రాత్రి 9 గంటలకు జనవరి 24 కాంగ్రెస్ బహిరంగ సమావేశం ఉ॥ 9 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తిరిగి అపరాహ్నం 3 నుండి రాత్రి 8 వరకు.

నవభారతి నిర్మాణంలో యువకులపాత్ర

జనవరి 20 వ కాంగ్రెస్ నగర్ లో కేంద్ర మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ అధ్యక్షతను సమావేశమయ్యే యువజన మహాసభ ముఖ్యంగా యువకులు నవభారతి నిర్మాణంలో నిర్వహించాల్సిన పాత్రినుగూర్చి విచారిస్తుంది. సభవారు విచారించే విషయాలు రెండు తిరగతులుగా విభజించారు (1) భారత దేశము; ప్రాచీనము - మాతృదేశము (2) ఈనాటి భారతదేశ అవసరాలు; యువకుల బాధ్యత (3) జీవితమునకు యువకుల తయారీ (4) ప్రజాస్వామ్యము యువకులు(5) 1956 సం॥ పు కార్యక్రమము

జనవరి 22 రాత్రి కాంగ్రెసు అధ్యక్షులు యువజనసభలో ఉపన్యసిస్తారు.

సభ యిష్టాగోష్ఠిగా జరుగుతుందని, ఒక్క అధికారతీర్మానం తప్ప బహుశః సభలో మరెట్టి తీర్మానాలు వుండవని యువజన సభా కార్యదర్శి తెలిపారు. ఈ అధికార తీర్మానం సభా కార్యక్రమానికి, యువజనులకు యివ్వాల్సిన ఆదేశాలకు సంబంధించి వుంటుంది.

కాంగ్రెస్‌నగర్‌లో బ్యాంకులు

కాంగ్రెసు నగరులోని బ్యాంకులు మామూలుమాదిరిగా ఉదయం 10 నుండి తేత మధ్యాహ్నం 12-30 నుండి పని ప్రారంభించి సాయంత్రం 4-30 వరకు పనిచేస్తవి.

కాంగ్రెసువారు, పశ్చిమ బెంగాల ప్రభుత్వము ఏతోజాబసమాళ్లను ఆరోజు డిపాజిట్టు చేయడానికి వీలుగా బ్యాంకులు పనిచేసే గంటలను 7-30 వరకు పొడిగిస్తారు. కాని ఈ కాలంలో ప్రజలనుండి డిపాజిట్లు తీసుకోరు.

కొత్తగూడెంలో బందిపోటు ముఠా అరెస్టు

12 మంది గనిపనివారితోసహా

కొత్తగూడెం, జనవరి 18: స్థానిక పోలీసులు నిన్న తెల్లవారు ఒక బందిపోటు దొంగల ముఠాను అరెస్టు చేశారు ఆ ముఠాలో సింగరేణి గనుల్లో పొగ్గుపంపే పనివారు కూడ 12 మంది ఉన్నారు. సుజాతనగరులో ఆ మధ్య జరిగిన ఒక బందిపోటు దొంగతనం సందర్భంగా పోలీసులు తమ్ముశాఖోసం కొద్దిరోజులుగా వెతుకులాడుతూ వుండగా ఆదొంగతనంలో పోయిన దాదాపు 4000 రూ. ల ఆస్తికూడ దొరికిపోయింది పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు ఎ బి కృష్ణస్వామిగారున్నూ, కొత్తగూడెం పర్కిలో ఇన్‌స్పెక్టరు లక్ష్మణరావుగారున్నూ కలిసి తవాడి జరిపారు. (స్వ. వి.)

అడ్వొకేటుపై కోర్టు ధిక్కార నేరం

బేషరతు క్షమాపణపై డివిజన్ బెంచివిచారణ

హైదరాబాదు, జనవరి 18: పిటరాజన్ అనే ఒక స్థానిక అడ్వొకేటుపైవచ్చిన కోర్టుధిక్కారంకేసును న్యాయమూర్తులు యం. ఏ అన్సారీ, పి జగన్మోహన రెడ్డిగార్లతో కూడిన హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు ఇవాళ విచారణకు ఎత్తుకొన్నారు. తీవ్రమైన దూషణలు చేస్తూ ఈయన హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తి యల్ యస్ మిశ్రాగారికి ఒక లేఖ వ్రాసినటున్ను, దానిపత్రికల్లో తీసి ప్రధాని పండిట్ నెహ్రూకూ, హోంమంత్రి డాక్టరు కట్జూగారికీ కూడా పంపినట్లున్ను ఆరోపింపబడింది.

పటరాజన్ గారు యీ ఉత్తరాలికి చేమరతుగానున్ను, మనస్ఫూర్తిగానున్ను క్షమాపణ పత్రం దాఖలు చేశారు బుద్ధి ఏమీ స్థిమితంలేని పరిస్థితిలో ఏదో సువాస్థాంబల్య ఫలితంగా పడరు ఉత్తరం వ్రాయబడినట్లు పటరాజన్ గారి తరఫున వాదింపబడింది ఇంతలోని ఆవాహి ఎవరో మామూలు వ్యక్తి అయితే అంతగా అక్షేపణ ఉండేదికాదనీ, కోర్టు పట్లనూ న్యాయమూర్తి పట్లనూ చూపదగిన బాధ్యతలను బాగా ఎరిగినవ్యక్తి కాబట్టి ఇది చాలా పెద్ద తప్పిదమని న్యాయమూర్తులు చెప్పారు.

బయటివారిని దినుసుతి చేయడం విషయమై పటరాజన్ గారు తమ లేఖలో ఉల్లేఖించిన సంగతిని గురించి ప్రస్తావిస్తూ, భారత రాజ్యాంగం అమలుకు వచ్చినతర్వాత జేకమంతా ఒక్కటేనని, ఈ విషయం లేఖారచయితకు తెలిసివుండకపోయినా ఇటువంటి తీవ్రమైన ప్రకటనల పరిణామ మేమై ఉంటుందో కూడ అయన కు తెలిసి వుండకపోయినా న్యాయమూర్తి అన్సారీ గారు చెప్పారు.

జరిగిపోయిందేదో జరిగిపోయిందనీ, అది తన దౌర్భాగ్యమనీ, అందుకు చాలా విచారిస్తున్నానని, ఇటువంటి పరిస్థితిలో చేమరతుగా క్షమాపణ ఇచ్చుకోవడంకన్నా తనకు వేరే గత్యంతరం లేదనీ, అపని చేశానని పటరాజన్ గారి తరఫున విన్నవించుకోబడింది.

క్షమాపణలను అంగీకరించిన నిదర్శనాలకు రుజువులు చూపించాలని న్యాయమూర్తులు కోరారు తిరుగాతి విచారణ 21 వ తేదీ వాయిదా వేయబడింది.

స్వ వి.

విద్యావిషయక విలువ గలచిత్రాలు నిర్మించాలి

ఫిలిం వాణిజ్యమండలి సమ్మానానికి శ్రీ త్రివేదీ సమాధానం

విజయవాడ, జనవరి 17: వినోద ప్రధానమైన చిత్రాలే గాక విద్యావిషయిక విలువలు గల చిత్రాలను కూడా నిర్మించాలని గవర్నరు శ్రీ త్రివేదీ కెటి పాయంత్రం ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి వారి సమ్మాన పత్రానికి సమాధాన మిస్తూ అన్నారు

ఫిలిం వాణిజ్యమండలి వారు ఒక సమ్మాన పత్రం సమర్పిస్తూ ఆ పేజట్టాల అమలువలన ఫిలిం పరిశ్రమ ఎదుర్కొంటున్న అనేక యిబ్బందులు వివరించారు ఫిలిం పరిశ్రమ విచారణ సంఘంవారి సిఫార్సు ప్రకారం ఒకేళాను పెలకొల్పాలనికోరారు.

పన్నులవిధింపు చాలావరకు తగ్గించాలనీ, లైసెన్సుకు సంబంధించిన నిబంధనలు సడలించాలనీ శాసనసభలో ఫిలింపరిశ్రమకు ప్రాతినిధ్యమివ్వాలనీ కూడ అభ్యర్థించారు.

గవర్నరుగారు సమాధానమిస్తూ, పనులు చేసేపన్నుఆంతా రాష్ట్రప్రభుత్వానికి సంక్రమించడం లేదనీ, పనూర్ళ చార్జీలు మితహాయింపుగా మిగలేవి స్థానిక సంస్థలకు ప్రజోపయోగ కార్యాలకై యివ్వబడుతున్నదనీ చెప్పారు కనుక ఫిలింపరిశ్రమకు యితర మార్గాలద్వారా రాబట్టుకోవచ్చునన్నారు.

కేవలం తెలుగు చిత్రాలపై కేంద్రీకరించడంకంటే, ఆంధ్రచిత్ర నిర్మాతలు, ఎక్కువ ప్రేక్షకులు చూసే హిందీ చిత్రాలు నిర్మించాలని సూచించారు

అయితే అనేక చట్టాలవల్ల ఫిలిం పరిశ్రమకు యిబ్బందులు కలుగుతున్నవన్న సంగతిని అంగీకరిస్తూ గవర్నరుగారు, తగు విధానాలు సూచించవలసినదిగా కోరారు చిత్రనిర్మాతలు జకేంఎడల, ప్రజలఎడల తమ బాధ్యతలు తెలుసుకొని వినోద ప్రధానమైనజేగాక విద్యావిషయక విలువలు కలిగిన చిత్రాలుకూడ నిర్మించాలని పులోభించారు. (పి టి ఐ)

భీముని పట్నంలో సారా అమ్మకం: 3గురి అరెస్టు

భీమునిపట్నం, జనవరి 17: విశాఖపట్నం జిల్లా ప్రొహిబిషన్ సిబ్బంది, భీమునిపట్నం పోలీసువారుకలసి, యీ 12 వ తేదీ రాత్రి, యిక్కడ సారా అమ్మకం జరుగుతున్న ఒక ప్రదేశంపై దాడిచేసి, 14 గ్యాలన్ల 7 డ్రాముల సారా స్వాధీన పరచుకొన్నారు ముగ్గురిని అరెస్టుచేశారు. ఇంకా ఇద్దరు పరారీయైనారట. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

తూర్పు కృష్ణాలో ప్రొహిబిషన్ దాడులు

అనేకమంది అరెస్టు

బందరు, జనవరి 17: ఈ వారములో తూర్పుకృష్ణా జిల్లాలోని గ్రామాలపై ప్రొహిబిషన్ వారు తీవ్రదాడులు చేశారు. తేదీన బందరు కెం 1 రు స్టేషను సబ్ ఇన్‌స్పెక్టరు హెచ్. జగన్నాథశాస్త్రిగారు బందరు నిజాంపేటలో నుల్ల శాంతారయ్యభద్దం 2 గాలనుల సారా పట్టుకొని వెంటనే సబ్ మేజస్ట్రేటుగారి కోర్టులో దాఖలు చేసుగా ముద్దాయికి 3 మాసములు కఠినశిక్షమనువిధించారు. నుంగిడిపూడిపద్దయున్న కొత్తిపూడి నుండి 1½ గాలనుల సారా తేగల బుట్టలో పెట్టుకొని వస్తున్న ఒకనిని అరెస్టుచేసి సారా స్వాధీనము చేసుకున్నారు. 10 తేదీన అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు పి. వి. సుబ్బారెడ్డిగారు, జగన్నాథశాస్త్రిగారు వారి సిబ్బంది సహాయముతో బందరుతోట దాడిచేసి 3 గాలనుల 12 డ్రాములసారా, 10 గాలనులసారా కాయిటలుపయోగించే బెల్లపుఊటను పట్టుకొని ఇద్దరుస్త్రీలను అరెస్టుచేశారు. 13 వ తేదీన డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు పి. వి. కృష్ణారావుగారు రిజర్వు పోలీసు దళముతో కైకలూరు తాలూకా మండవల్లి గ్రామంలో దాడిచేసి సారా కాస్తుండగా 5 గురను, త్రాగియున్న వారిని 3 గురను అరెస్టు చేశారు. అదే రోజున జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు ఆర్. సుబ్బారావు నాయుడుగారు బందరు డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరువారి హంగుతో వేములవాడ, అయ్యంకి, పామర్రు, గూడూరు గ్రామములపై దాడిచేసి త్రాగినందుకు 11 మందిని, సారా నిల్వయుంచుకున్నందుకు ఇద్దరిని అరెస్టు చేశారు. 14 వ తేదీన జవ్వాదు పేట కాపురస్తుడు ఒకనిదగ్గర 6 డ్రాముల సారా యున్నందుకు పబ్లిక్ ఇన్‌స్పెక్టరు హెచ్. జగన్నాథశాస్త్రిగారు అతనిని అరెస్టుచేసి సారాను స్వాధీనము చేసుకొన్నారు.

బందరు డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ పి. వి. కృష్ణారావుగారు, అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు వి. సుబ్బారెడ్డిగారు వారల సిబ్బందితో మొన్న ఉదయం నూజివీడు తాలూకాలో కల్లటూరు గ్రామంలోని ఈతచెట్ల తోటలో దాడిచేసి 137 చెట్లనుండి పులికలు తీసిన దానిని పట్టుకున్నారు.

ఈ పార్టీయే 15 వ తేదీ రాత్రి పదులూరి బలరామునిపేట, ఉప్పేపలి, నారాయణపురంలో దాడిచేసి 14 మంది త్రాగియున్న వారిని అరెస్టు చేశారు. (స్వ. వి.)

రిజిస్టర్డు కంట్రాక్టరుల రికార్డు కౌన్సిలర్లు చూడవచ్చు

బందరు, జనవరి 16: మునిసిపల్ కౌన్సిలర్లు, మునిసిపాలిటికి కంట్రాక్టు పనులు చేయుటకు ఏర్పడి రిజిస్టరు చేయించుకున్న కంట్రాక్టర్లసంగతులు తెలిపే రిజిస్టరులు కౌన్సిలరు చూడవచ్చునాయను విషయముపై బందరు మునిసిపల్ కమీషనరుగారు 20-10-53 తేదీన ఆంధ్రప్రభుత్వానికి వ్రాయగా అందుకు సమాధానంగా ప్రభుత్వమువారు 2-12-53 తేదీగల జి. ఓ. పంపారు. ఈ జి ఓ కౌన్సిలర్లు కోరినఎడల రిజిస్టర్డు కంట్రాక్టరుల రిజిస్టరులను కమీషనరుగారు చూపవచ్చునియు, ఈ విషయమును చెరువుకట్ గారికి తెలియచేయాలనియు తెలిపినది.

స్థానిక మునిసిపల్ కౌన్సిలరు తుర్లపాటి వెంకటేశ్వరరావుగారు మునిసిపాలిటి రిజిస్టర్డు కంట్రాక్టరుల రికార్డు పరిశీలించుటకు అనుమతి యివ్వమని కోరుతూ పంపిన లేఖకు కమీషనరుగారు ఆ రికార్డు రహస్యమైనదిగాన చూచుటకు వీలులేదని త్రోసివేస్తూ ఆ విషయం ప్రభుత్వానికి వ్రాశారనియు, శ్రీ వెంకటేశ్వరరావుగారుకూడ ప్రభుత్వము నుగా పై జి. ఓ. వచ్చినదనియు తెలియుచున్నది. (స్వ వి.)

వెనుకబడిన జాతుల పిల్లలకు వసతిగృహాలు

మదరాసు, జనవరి 19: వెనుకబడిన జాతుల పిల్లల ప్రయోజనాలు వసతిగృహాలనిమిత్తం ఇదివరకు మద్రాసు ప్రభుత్వం మంజూరుచేసిన రూ 1 05,000 కు తోడు మరి రూ 25,000/-లు మంజూరుచేశారు.



మాజ్డా
దీపములు
ఎక్కువ కాలము ప్రకాశవంతముగా
పెలుగును.
ఇండియాలో తయారు చేయబడుతున్నది.
AIX-123A TG

అరవిందే బట్టలలో ప్రఖ్యాతిచెందినపేరు

ఇప్పుడు అందజేస్తున్నారు...

•సాన్‌ఫొరైజ్డ్• బట్టలు మరియు అనేక-రంగులలో అద్దకాలు

అరవిందే బట్టలు ఈ క్రింది రకాలలో ఇప్పుడు దొరుకుతున్నాయి.

సాన్‌ఫొరైజ్డ్, తీయించిన కొక్కా గ